DATE: 29-06-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 78

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

బుధవారం 29 జూన్, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



ముంబైలో కుప్పకూలిన భవనం 17మంది మృత్యువాత 5లో



మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు హైకోర్టులో చుక్కెదురు త్వరలోనే పిటిషన్‌పై విచారణ చేపడతామన్న కోర్టు 5లో

# దేశంలోనే అతిపెద్ద స్టార్టప్ ఇంక్యుబేటర్

- టీహబ్ 2ను ప్రారంభించిన సీఎం కేసీఆర్
- మాదాపూర్‌లో అత్యున్నత ప్రమాణాలతో నిర్మాణం
- రు.400 కోట్ల పెట్టుబడితో 3ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం
- 3.70 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో సదుపాయాలు
- 4వేల స్టార్టప్‌లకు వసతి అవకాశాలు
- టిహబ్‌కు ప్రముఖుల ప్రశంసలు
- హైదరాబాద్‌కుమరో ఆణిముత్యమని కితాబు
- రతన్ టాటా మొదలు పలువురు ప్రభుత్వానికి అభినందనలు

**హైదరాబాద్,జూన్28:** దేశంలోనే అతిపెద్ద స్టార్టప్ ఇంక్యుబేటర్ టీ హబ్ 2ను సీఎం కేసీఆర్ ప్రారంభించారు. మాదాపూర్‌లో అత్యున్నత ప్రమాణాలతో, అధునాతన సౌకర్యాలతో దీనిని నిర్మించారు. ఐటి రంగంలో ఇదో అద్భుతమైన కట్టడంగా నిలిచిపోనుంది. ఈ క్యాంపస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐటీ మంత్రి కేటీఆర్, ఎంపీ రంజిత్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్, ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ తదితరులు పాల్గొన్నారు. వరల్డ్ లార్జెస్ట్ ఇన్నోవేషన్ క్యాంపస్ అయిన టీ హబ్ 2ను ప్రభుత్వం రూ.400 కోట్ల పెట్టుబడితో 3ఎకరాల విస్తీర్ణంలో నిర్మించింది. ఇందులో ఒకేసారి 2 వేలకు పైగా స్టార్టప్‌లు తమ కార్యకలాపాలు నిర్వహించుకునే అవకాశ ముంది. శాండ్‌విచ్ ఆకారంలో కనిపిస్తూ.. అట్రాక్ట్ చేసేలా రూపుదిద్దుకున్న ఈ నిర్మాణంలో.. ప్రతీది ఓ అద్భుతంగా కనిపిస్తోంది. స్టార్టప్ లకు ప్రోత్సాహం కల్పించేలా 2015లో టీ హబ్ ను రాష్ట్ర సర్కార్ ఏర్పాటు చేసింది. ఇప్పుడు దానికి అనుబంధంగా సెకండ్ ఫేజ్ ను తీసుకొచ్చింది. ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో 70 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో టీ–హబ్ ఫస్ట్ ఫేజ్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దానికి మంచి రెస్పాన్స్ రావడం, విజయవంతమైందని సర్కార్ భావించడంతో భారీగా ఇప్పుడు టీ–హబ్ సెకండ్ ఫేజ్ ను రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించారు. 400 కోట్ల రూపాయల ఖర్చుతో 3.70 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన - మిగతా 2లో



## దేశానికి తలమానికంగా టీహబ్‌కు రూపకల్పన

- యువతకు టీహబ్ మార్గదర్శకంగా ఉండబోతోంది
- హైదరాబాద్‌ను స్టార్టప్ క్యాపిటల్‌గా నిర్మించడమే లక్ష్యం
- టి హబ్ ప్రాంభించిన సీఎం కేసీఆర్

హైదరాబాద్,జూన్28: దేశానికి టీ హబ్ తలమానికమని సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఏర్పాటు అయ్యాక టీ హబ్ స్థాపనకు పెద్ద పీట వేశామన్నారు. హైదరాబాద్‌ను స్టార్ట్ అప్ క్యాపిటల్ - మిగతా 2లో



## ఆకాశ్ అంబానీ చేతికి రిలయెన్స్

**రిలయెన్స్ జియో చైర్మన్‌గా ఆకాశ్ అంబానీ**
**డైరెక్టర్ పదవికి ముఖేష్ అంబానీ రాజీనామా**



**ముంబై,జూన్28:** టెలికాం దిగ్గజం రిలయెన్స్ జియో డైరెక్టర్ పదవికి ముఖేష్ అంబానీ రాజీనామా చేశారు. ఆయన తనయుడు ఆకాష్ అంబానీ ఛైర్మన్ గా నియమితులయ్యారు. దీనికి బోర్డు మంగళవారం ఆమోద ముద్ర వేసింది. జూన్ 27వ తేదీన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖేష్ జూన్ 27వ తేదీన అంబానీ కంపెనీ డైరెక్టర్ పదవికి రాజీనామా చేసినట్లు కంపెనీ తెలిపింది. 2022, - మిగతా 2లో

## హైకోర్టు సీజేగా జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ప్రమాణం

- రాజ్‌భవన్‌లో ప్రమానం చేయించిన గవర్నర్ తమిళిసై
- హాజరైన సీఎం కేసీఆర్, పలువురు మంత్రులు
- కేసీఆర్‌తో తమిళిసై మాటామంతీ
- ఇద్దరినీ కలిపిన రాజ్‌భవన్ కార్యక్రమం



**హైదరాబాద్,జూన్28:** తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ప్రమాణం చేశారు. రాజ్‌భవన్‌లో జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌తో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రమాణస్వీకారం చేయించారు. తెలంగాణ హైకోర్టు ఐదో ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ప్రమాణం చేశారు. రాజ్‌భవన్‌లో జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారానికి హాజరైన సిఎం కెసిఆర్ గవర్నర్ తమిళసైకి, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌కు పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమానికి సీఎం కేసీఆర్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మంత్రులు నిరంజన్ రెడ్డి, సత్యవతి రాథోడ్,సిఎస్ సోమేశ్ కుమార్, మేయర్ విజయలక్ష్మి, పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి, బి.వినోద్ కుమార్ తదితరులు హాజరయ్యారు. తెలంగాణలో సీజేగా సేవలందించిన జస్టిస్ సతీష్‌చంద్ర శర్మ ఢిల్లీ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో సీనియారిటీ పరంగా రెండో స్థానంలో ఉన్న జస్టిస్ ఉజ్జల్ భూయాన్ సీజేగా పదోన్నతి పొందారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా - మిగతా 2లో



## ఫలితాల్లో మళ్లీ.. అమ్మాయిలదే హవా

- ఇంటర్ ఫలితాలు విడుదల
- ఫలితాలు విడుదల చేసిన మంత్రి సబిత
- ఫస్టియర్‌లో 63.32, సెకండ్ ఇయర్‌లో 67.16 శాతం ఉత్తీర్ణత
- ఆగస్టు 1నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు
- ఈనెల 30నుంచి పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం
- 30న టెన్త్ ఫలితాలు విడుదల
- జులై 1న టెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్,జూన్28:** తెలంగాణలో ఇంటర్ ఫలితాలు విడుదయ్యాయి. ఇంటర్ బోర్డు కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఫలితాలను విడుదల చేశారు. అమ్మాయిలే మళ్లీ సత్తా చాటాలరు. ఫలితాలను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మంగళవారం ఉదయం 11 గంటలకు విడుదల చేశారు. ఇంటర్ ఫస్టియర్, సెంకడ్ ఇయర్ ఫలితాలను వెబ్‌సైట్‌లో చూడొచ్చు. ఈ ఏడాది ఫలితాల్లో విద్యార్థులు ఫస్టియర్‌లో 63.32 శాతం, సెకండ్ ఇయర్‌లో 67.16 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది ఫలితాల్లో కూడా అమ్మాయిలు సత్తా చాటారు. కాగా, ఆగస్టు 1వ తేదీ నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నారు. ఫస్టియర్ ఫలితాల్లో మేడ్చల్ జిల్లా మొదటి స్థానంలో, హన్మకొండ జిల్లా రెండో స్థానంలో నిలిచింది. మే 23న ఇంటర్ పరీక్షలు పూర్తి కాగా.. ఫలితాలు కాస్తా ఆలస్యంగా విడుదలయ్యాయి. ఈ ఏడాది 9 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు - మిగతా 5లో

## పల్లోంజీ గ్రూప్ చైర్మన్ పల్లోంజీ మిస్త్రీ కన్నుమూత

**నిద్రలోనే కన్నుమూసినట్లు గుర్తింపు**

ముంబై,జూన్28: బిజినెస్ టైకూన్ షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ చైర్మన్ పల్లోంజీ మిస్త్రీ (93) కన్నుమూశారు. ముంబైలోని - మిగతా 2లో

## ప్రజానాడి






## పీవీకి తక్షణమే భారతరత్న ప్రకటించాలి

- ఆయనను విస్మరించడం బీజేపీకి తగదు
- పీవీ జయంతి సందర్భంగా నివాళి అర్పించిన మంత్రులు
- తొలి తెలుగు ప్రధాని పివి నరసింహారావు
- అసెంబ్లీ లాబీ హాల్‌లో నివాళి అర్పించిన స్పీకర్
- పీవీకి బీజేపీ నేతల నివాళి

హైదరాబాద్,జూన్28: తన పరిపాలనా దక్షతతో దేశ గౌరవాన్ని ఇనుమడింప చేసిన మాజీ ప్రధాని, దివంగత పీవీ నరసింహా రావుకు భారతరత్న ఇవ్వాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీవీ 101 జయంతి సందర్భంగా నెక్లెస్ రోడ్‌లోని పీవీ ఘాట్‌లో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, మల్లారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, ప్రభుత్వ సలహాదారు రమణాచారి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని, తెలుగు బిడ్డ పీవీ నర్సింహారావును కేంద్రం విస్మరించడం బాధాకరమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కిష్ట పరిస్థితులలో ఉన్న దేశాన్ని ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి అభివృద్ధిలోకి తీసుకువచ్చిన పీవీకి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రపంచ దేశాలకు భారతదేశ - మిగతా 5లో

## 2న హైదరాబాద్‌కు ప్రధాని

- నరేంద్రమోడీ హైదరాబాద్ షెడ్యూల్ ఖరారు
- రెండ్రోజుల పాటు బిజెపి కార్యవర్గ సమావేశాలకు హాజరు
- 2న ప్రత్యేక విమానంలో బేగంపేటకు రాక.. రాజ్‌భవన్‌లో బస
- 2, 3 తేదీల్లో హెచ్ఐసిసి సమావేశాల్లో పాల్గొననున్న ప్రధాని
- 3న సాయంత్రం పరేడ్‌గ్రౌండ్స్‌లో బహిరంగ సభకు హాజరు
- ప్రధాని, ముఖ్యమంత్రులు రాకతో భారీగా పోలీస్ బందోబస్తు



హైదరాబాద్,జూన్28: ప్రధాని నరేంద్రమోడీ హైదరాబాద్ షెడ్యూల్ ఖరారైంది. బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో పాల్గొనేందుకు వస్తున్న మోడీ తొలిసారి రెండు రోజుల పాటు హైదరాబాద్‌లో ఉండనున్నారు. జులై 2న స్పెషల్ ఫ్లైట్ లో బేగంపేట్ ఎయిర్ - మిగతా 5లో

## రైతు సంబురం

- వ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రైతుబంధు నగదు జమ
- ఆనందం వ్యక్తంచేస్తున్న అన్నదాతలు
- బ్యాంకులకు క్యూకట్టిన రైతులు

**హైదరాబాద్,జూన్28:** రాష్ట్రంలో రైతుబంధు సంబురం మొదలైంది. తెలంగాణ వ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రైతుబంధు నగదు జమ అవుతోంది. నగదు జమ అయిన వెంటనే రైతుల ఫోన్లకు మేసేజ్‌లు రావడంతో.. అవి మోగిపోతున్నాయి. ఆ మేసేజ్‌లను చూసి రైతులు మురిసిపోతున్నారు. ఇక ఆ నగదును డ్రా చేసుకునేందుకు బ్యాంకుల వద్దకు రైతులు వెళ్తున్నారు. అలా ప్రతి ఊరులో పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యమంత్రి కేసీఆర్ - మిగతా 2లో

## విశ్వాసపరీక్షకు నేను సిద్ధం

- గౌహతిలో ఉన్న ఎమ్మెల్యేలు వచ్చి ఓటేయాలి
- కేబినేట్ సమావేశంలో సీఎం ఉద్ధవ్ థాక్రే
- అదేఅదునుగా బీజేపీ అడుగులు
- జేపీ నడ్డాతో మాజీ సీఎం ఫడ్నవీస్ చర్చలు

**ముంబై,జూన్28:** మహారాష్ట్ర కేబినెట్ సమావేశం ముగిసింది. కేబినెట్ లో ఉద్ధవ్ థాక్రే కీలకవ్యాఖ్యలు చేశారు. బలపరీక్షకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. గౌహాతిలో ఉన్న ఎమ్మెల్యేలు ముంబైకి వచ్చి విశ్వాస పరీక్షలో ఎవరికి ఓటేస్తారో ప్రజలే చూస్తారన్నారు. 20 మంది రెబల్ ఎమ్మెల్యేలు తనకు టచ్ లో ఉన్నారన్నారు ఉద్ధవ్ థాక్రే. విశ్వాస పరీక్షలో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు ముంబై వచ్చాక ఆలోచన మారుతుందని కామెంట్ చేశారు ఉద్ధవ్ థాక్రే.. ఇక ముంబై నాయక్ నగర్ బిల్డింగ్ కూలిన ఘటనలో మృతుల కుటుంబాలకు కేబినెట్ ప్రగాఢ సానుభూతి తెలిపింది. మరణించినవారి కుటుంబాలకు 5 లక్షల ఎక్స్ గ్రేషియా - మిగతా 5లో

# దేశంలోనే అతిపెద్ద స్టార్టప్ ఇంక్యుబేటర్



మొదటిపేజీ తరువాయి..

టీ-హబ్ రెండో దశలో ఏకకాలంలో 4 వేల స్టార్టప్ లకు అవసరమైన వసతి కల్పించవచ్చని అధికారులు అంటున్నారు. తొలిదశతో పోలిస్తే ఐదు రెట్లు పెద్దదైన రెండోదశ ప్రపంచంలోనే అతిపెద్ద ఇంక్యుబేటర్ గా అవుతుందని చెబుతు న్నారు. మొదటిదశలో ప్రాథమిక స్థాయి వసతులు అందుబాటులో ఉండగా.. తాజా రెండో దశలో అత్యాధు నిక వసతులు కల్పించారు. పది అంతస్తుల్లో టీ-హబ్ రెండో దశ నిర్మాణం కాగా.. ప్రస్తుతానికి ఐదు అంతస్తుల్లో కార్యకలాపాలు మొదలుకానున్నాయి. ఇందులో ఆఫీసులు ఏర్పాటు చేయాలనుకునే వెంచర్ క్యాపిటలిస్టులు, స్టార్టప్ లు, ఇతర సంస్థలను నిపుణుల బృందం ఎంపిక చేస్తుంది. స్టార్టప్ సంస్కృతిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు రాబోయే రోజుల్లో వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, మహబూబ్ నగర్ లో టీ-హబ్ రీజినల్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇన్నోవేషన్స్ కు షేప్ ను ఇచ్చే 'టీ-వర్క్స్ 'ను ఈ ఏడాది ఆగస్టులో, ఇమేజ్ సెంటర్‌ను మరో ఏడాదిన్నరలో ప్రారంభిం చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. టీ హబ్ మొదటి అంతస్తును వెంచర్ క్యాపిటలిస్టుల ఆఫీసుల కోసం పూర్తి ఉచితంగా కేటాయిస్తారు. ఇప్పటివరకు రెండు వీసీలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయి. ప్రస్తుతం ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో ఉన్న తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ను ఇక్కడికి తరలించడంతోపాటు సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, హైదరాబాద్ లో సీఐఐ ఏర్పాటు చేయనున్న 'సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ 'కు ఆఫీసుకు వసతి కల్పిస్తారు. కేంద్ర ప్రభుత్వ 'స్టార్టప్ ఇండియా' స్టేట్ సెంటర్, కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖకు చెందిన 'అటల్ ఇన్నోవేషన్ సెంటర్ ' కూడా ఇక్కడే ఏర్పాటవుతాయి. ప్రస్తుతం ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలోని టీ-హబ్ మొదటి దశకు చెందిన 215 స్టార్టప్ లను కొత్త బిల్డింగ్ లోకి తరలిస్తారని చెబుతున్నారు. ఇతర ఇంక్యుబేటర్ల తో పోలిస్తే తక్కువ అద్దెకు ఆఫీస్ స్పేస్ ఇక్కడ లభించనుంది. ట్రిపుల్ ఐటీ



ప్రాంగణంలో 2015లో టీ-హబ్ తొలిదశ ఏర్పాటు చేశారు. అంతకుముందు హైదరాబాద్ లో కేవలం ట్రిపుల్ ఐటీ, ఐఎస్ బీ, జీనోమ్ వ్యాలీలో కలిపి మూడు ఇంక్యుబేటర్లు మాత్రమే ఉండేవి. ప్రస్తుతం 57 ఇంక్యుబేటర్లు పనిచేస్తున్నాయి. టీ-హబ్ తొలిదశ ప్రారంభం నుంచి ఇప్పటివరకు 1,100 స్టార్టప్ లు మొదలవగా.. 10 వేల కోట్ల రూపాయల ఫండింగ్ అందినట్టు అంచనా ఉంది. టీ హబ్ కొత్త ఫెసిలిటీ సెంటర్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించి ప్రాంగణమంతా కేసీఆర్ కలియ తిరిగారు. టీ హబ్ ఫెసిలిటీ సెంటర్ ప్రత్యేకతలను అధికారులు సీఎం కేసీఆర్‌కు వివరించారు. కేసీఆర్ వెంట ఐటీ మంత్రి కేటీఆర్, డీజీపీ మహేందర్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి జయేశ్ రంజన్‌తో పాటు పలువురు ఉన్నారు. దేశ, విదేశాలకు చెందిన వివిధ రంగాల ప్రముఖులు టీహబ్-2 ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. పనితీరులోనే కాదు.. భౌతికంగానూ హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోనే ఎంతో ప్రత్యేకత కలిగిన భవనంగా టీ హబ్ 2.0 నిలుస్తోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నిర్మాణ శైలితో పాటు అత్యంత విశాలమైన 5 రోడ్ల కూడలిలో కొత్తగా రూపుదిద్దుకుంది. టీ హబ్ నుంచి 5 మార్గాల్లో వెళ్లేందుకు 100 అడుగుల నుంచి 120 అడుగుల రహదారులను నిర్మించారు. టీహబ్2.0 ప్రారంభోత్సవం సందర్భంగా దేశవిదేశాల ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు ట్విట్టర్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. దేశ స్టార్టప్ ఎకో సిస్టమ్‌కు టీ హబ్ 2.0 గొప్ప వరమని కితాబిచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటు చేసిన తెలంగాణ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లో కొత్త టీ-హబ్ ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు అభినందనలు. భారత స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు ఇది గొప్ప ఊతమిస్తుందని ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్‌ను ఏర్పాటు చేసిన కేటీఆర్‌కు అభినందనలు. టీహబ్ హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహించడంలో విజయవంతమైనందుకు ఆనందంగా ఉంది. ఆల్ ది వెరీ బెస్ట్ అని సాప్ ల్యాబ్స్ ఇండియా ఎండీ, సింధు గంగాధరన్ పేర్కొన్నారు. హ్యాపనింగ్ హైదరాబాద్‌కు మరో మైలురాయి. ఏసియాలో అతిపెద్ద ఇంక్యుబేటర్ తలుపులు తెరుచుకున్నాయి. అపురూపమైన స్పేస్, అపురూపమైన ఎనర్జీ, అపురూపమైన స్టార్టప్ ఎకోసిస్టమ్.. ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు అద్భుతమైన ప్రోత్సాహాన్ని అందించనున్నాయి. టీహబ్ ఫేజ్-2కు యూకే ఇన్ హైదరాబాద్ శు భాకాంక్షలు అంటూ డాక్టర్ ఆండ్రూ ఫ్లెమింగ్, ఏపీ అండ్ టీఎస్ యూకే హైకమిషనర్ తెలిపారు. భారత్‌లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు మరింత బలం చేకూర్చేందుకు ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ ఉపయోగపడుతుంది. టీ-హబ్ 2.0ను ప్రారంభించిన నా స్నేహితుడు కేటీఆర్, ఆయన బృందానికి శు భాకాంక్షలు అని గోవా ఎమ్మెల్యే రోహన్ ఖౌంటే అన్నారు. మంత్రి కేటీఆర్ ఆలోచన నుంచి పుట్టిన టీహబ్ కొత్త సౌకర్యం హైదరాబాద్ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను అగ్రస్థానానికి తీసుకెళ్లడానికి 8 సంవత్సరాలుగా ఎడతెరపిలేకుండా చేస్తున్న ప్రయత్నాల ప్రతిరూపం అని ఎంపీ రంజిత్‌రెడ్డి తెలిపారు.

హైదరాబాద్‌కు టీ హబ్ రెండో దశ మరో కలికితురాయని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. టీ హబ్ రెండో దశ ప్రారంభంపై మంగళవారం ఆయన ట్వీట్ చేశారు. దేశంలోనే తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. తెలంగాణ, హైదరాబాద్ దేశంలోనే అత్యంత ప్రగతిశీల రాష్ట్రం, నగరంగా మారుతున్నాయని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతికత, ఆవిష్కరణలకు హైదరాబాద్ విశ్వకేంద్రం మారాలని ఆశిస్తున్నానని తెలిపారు.

## దేశానికి తలమానికంగా టీహబ్‌కు రూపకల్పన

మొదటిపేజీ తరువాయి..

నిర్మించడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. దేశ యువతలో ఎంతో శక్తి దాగి ఉందన్నారు. యువ వ్యాపార వేత్తలను తయారు చేయడమే టీ హబ్ లక్ష్యమన్నారు. 2015 టి హబ్ 1...2022 లో టీ హబ్ 2 స్థాపించామన్నారు. దేశ భవష్యత్తుకుచ యువతకు టీ హబ్ మార్గదృకంగ ఉండబోతుందని సీఎం తెలిపారు. తెలంగాణ దేశంలో



స్టార్ట్ అప్ ఆఫ్ స్టేట్‌గా తయారు అవుతుందన్నారు. టీ హబ్ ప్రారంభిచాక మాట్లాడుతూ.. ఇది నేషనల్ రోల్ మోడల్ అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ స్టార్టప్ పాలసీ స్పష్టంగా ఉందని వెల్లడించారు. టీ హబ్ కొత్త ఫెసిలిటీ సెంటర్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం ప్రారంభించారు. టీ హబ్-2 ప్రాంగణాన్ని పరిశీలించారు. టీ హబ్ ఫెసిలిటీ సెంటర్ ప్రత్యేకతలను అధికారులు సీఎం కేసీఆర్‌కు వివరించారు. యూనికార్న్ వ్యవస్థాపకులు, ప్రముఖ అంకుర సంస్థల ప్రతినిధులను ముఖ్యమంత్రి సన్మానించారు. సీఎం కేసీఆర్‌తో అంకుర సంస్థ ప్రతినిధులు సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ, టీ హబ్ స్థాపించాలనే ఆలోచనకు ఎనిమిదేళ్ల కిందే అంకురార్పణ జరిగిందన్నారు. ప్రపంచంలో యువ భారత్ సామర్థ్యాన్ని తెలుపాలని టీ హబ్ ప్రారంభించినట్లు చెప్పారు. 2015లో మొదటి దశ టీ హబ్‌ను ప్రారంభించామని వెల్లడించారు. ఏడేళ్ల తర్వాత టీ హబ్ రెండో దశ ప్రారంభించడం గర్వకారణంగా ఉందన్నారు. ఏడేళ్లలో టీహబ్ ద్వారా 1200 అంకురాలకు సహకారం అందించినట్లు చెప్పారు. మన ఆర్థిక వ్యవస్థకు అంకురాలు దోహదం చేస్తాయని సీఎం కేసీఆర్ తెలిపారు. టీ హబ్‌ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నందుకు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌తోపాటు అధికారులను అభినందించారు.

## రైతు సంబురం

మొదటిపేజీ తరువాయి..

చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తున్నారు. కేంద్రం అనేక ఆర్థిక ఇబ్బందులు సృష్టిస్తున్నా అన్నదాతలకు ఏ లోటు రానివ్వద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ రైతుబంధు కింద పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ దృఢ సంకల్పానికి యావత్ రైతులోకం జేజేలు పలుకుతున్నదని హరీశ్‌రావు పేర్కొన్నారు. తొలకరి రైతుకు ప్రకృతి ఇచ్చిన వరం.. రైతుబంధు అన్నదాతకు ప్రభుత్వం అందిస్తున్న



వరం..ఇది రైతు ప్రభుత్వం.. రైతు బిడ్డ పరిపాలిస్తున్న ప్రభుత్వం అని హరీశ్‌రావు కొనియాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ట్వీట్ చేశారు. రాష్ట్రంలో రైతు బంధు సంబురం మొదలైందని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. తొలి రోజున ఒక ఎకరం వరకు భూమి కలిగిన 19,98,285 మంది రైతుల ఖాతాల్లో రూ. 586.66 కోట్ల నగదు జమ చేసినట్లు తెలిపారు. ఇవి అంకెలు కావు. రైతు సంక్షేమం పట్ల కేసీఆర్ అంకితభావానికి సిసలైన ఆనవాళ్లు అని ఆయన పేర్కొన్నారు. మొత్తం 68.10 లక్షల రైతులకు రూ. 7,521 కోట్లు పెట్టుబడి సాయంగా అందించనుందని మంత్రి హరీశ్‌రావు తెలిపారు.

## ఆకాశ్ అంబానీ చేతికి రిలయెన్స్

మొదటిపేజీ తరువాయి..

జూన్ 27వ తేదీ నుంచి డైరెక్టర్ లుగా రమిందర్ సింగ్, కేవీ చౌదరిగా కొనసాగనున్నారు. ఇందుకు షేర్ హోల్డర్స్ ఆమోద ముద్ర వేయాల్సి ఉంది. వీరి పదవీకాలం ఐదేళ్లు. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్లుగా పంకజ్ మోహన్ పవార్ నియామకాన్ని బోర్డు ఆమోదించింది. 2021లో నాయకత్వ మార్పుల్లో భాగంగా తన పిల్లలు బాధ్యతలు తీసుకుంటారని గతంలో అంబానీ చెప్పారు. రిలయన్స్ వ్యవస్థాపకుడైన ధీరుభాయ్ అంబానీ దేశాభివృద్ధికి దోహదపడ్డారని.. తన పిల్లలు కూడా అదే విధంగా వ్యవహరిస్తారన్నారు. 2019లో జియో ప్లాట్ ఫారమ్ స్థాపించబడ్డాయి. ఆసియాలోనే అత్యంత సంపన్నుల్లో ఒకరైన ముకేష్ అంబానీకి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. 2002లో రిలయెన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ గా ముకేష్ బాధ్యతలు చేపట్టారు. తన సామ్రాజ్యాన్ని వారసుల చేతుల్లోకి వ్యాపార పగ్గాలు అప్పగిస్తారని అప్పట్లోనే ప్రచారం జరిగింది. ఈ విషయంలో ముఖేష్ అంబానీ ముందు చూపుతో వ్యవహరిస్తున్నారు. యంగ్ జనరేషన్ ను సీనియర్లు గైడ్ చేయనున్నారు. త్వరలోనే నాయకత్వ మార్పు ఉంటుందని గతంలో వెల్లడించిన సంగతి తెలిసిందే. రిలయెన్స్ ఇండస్ట్రీస్ నెంబర్ వన్ గా నిలబెట్టిన ఘనత ముఖేష్ కే దక్కుతుంది. కంపెనీని విస్తరిస్తూ.. ప్రతి అడుగుల్లో విజయాన్ని అందుకుంటూ.. అతిపెద్ద సామ్రాజ్యాన్ని సృష్టించాడు. చాలా వ్యాపారాల్లో సత్తా చాటుతూ.. ముందుకు వెళు తున్నారు. వారసులను నేరుగా రంగంలోకి దింపి..వాళ్లు వ్యాపారం ఎలా నడుపుతారో చూడాలని ముఖేష్ అనుకుంటున్నట్లు తెలుస్తోంది. అందుకే నాయకత్వాన్ని బదిలీ చేస్తున్నట్లు సమాచారం.

## పల్లోంజీ గ్రూప్ చైర్మన్ పల్లోంజీ మిస్త్రీ కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

తన నివాసంలో సోమవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. నిద్రలోనే ఆయన కన్నుమూసినట్టు తెలుస్తోంది. 18.4 శాతం వాటాతో టాటా గ్రూప్‌లో అతిపెద్ద వ్యక్తిగత వాటాదారుగా పల్లోంజీ ఉన్నారు. 1929లో జన్మించిన మిస్త్రీ లండన్‌లోని ఇంపీరియల్ కాలేజీలో ఉన్నత విద్యను అభ్యసించారు. అంతకుముందు ముంబైలోని కేథడ్రల్ జాన్ కానన్ స్కూల్‌లో చదువుకున్నారు. కేవలం18 సంవత్సరాల వయస్సులో కరియర్‌ను స్టార్ట్ చేసిన ఆయన క్రమంగా బడా పారిశ్రామికవేత్తగా రాణించారు. 28.90 బిలియన్ డాలర్లతో పల్లోంజీ మిస్త్రీ బిలియనీర్‌గా ఉన్నారు. ఫోర్బ్స్ ప్రకారం భారతదేశంలో 5వ అత్యంత సంపన్న వ్యక్తిగా ఉన్నారు. పార్సీ కుటుంబంలో జన్మించిన షాపూర్జీ 2003లో వివాహం ద్వారా ఐరిష్ పౌరసత్వాన్ని పొందారు. వాణిజ్య రంగంలో చేసిన విశేష సేవలకుగాను 2016లో అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటి పద్మభూషణ్ అందుకున్నారు. 1865లో స్థాపితమై ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రియల్ ఎస్టేట్, వాటర్, ఎనర్జీ, ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో వ్యాపారాలను పల్లోంజీ గ్రూపు నిర్వహిస్తోంది. ముంబైకి చెందిన 156 ఏళ్ల ఈ గ్రూప్ ఇప్పుడు ఆఫ్రికా, ఇండియా, మిడిల్ ఈస్ట్, దక్షిణాసియాలో నిర్మాణ వ్యాపారంలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. కాగా పల్లోంజీ మిస్త్రీకి ఇద్దరు కుమారులు షాపూర్ మిస్త్రీ, సైరస్ మిస్త్రీ, ఇద్దరు కుమార్తెలు లైలా మిస్త్రీ, ఆలూ మిస్త్రీ ఉన్నారు.

## హైకోర్టు సీజేగా జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

ప్రమాణస్వీకారం చేసిన జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన 1964 ఆగస్టు 2న అస్సాం రాజధాని గువాహటిలో జన్మించారు. తండ్రి సుచేంద్ర నాథ్ భూయాన్ ఆ రాష్ట్ర అడ్వొకేట్ జనరల్‌గా సేవలందించారు. జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ప్రాథమిక స్థాయి నుంచి ఎల్ఎల్ఎం వరకు గువాహటిలోనే విద్యాభ్యాసం పూర్తిచేశారు. 1991 మార్చి 20న న్యాయవాదిగా పేరు నమోదు చేసుకొని అక్కడి హైకోర్టులో వృత్తి జీవితం ప్రారంభించారు. హైకోర్టు పరిధిలోని అగర్తల, షిల్లాంగ్, కొహిమా, ఈటానగర్ బెంచిల ముందు వాదనలు వినిపించారు. ఆదాయపన్ను శాఖ స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేశారు. 2002 ఏప్రిల్ నుంచి 2006 అక్టోబరు వరకు మేఘాలయలో ప్రభుత్వ అదనపు అడ్వొకేట్‌గా, 2005 నుంచి 2009 వరకు అరుణాచల్‌ప్రదేశ్ అటవీశాఖ ప్రత్యేక న్యాయవాదిగా సేవలందించారు. బిజస్టిస్ 2010 మార్చి 3న గువాహటి హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమితు లయ్యారు. 2010 సెప్టెంబరు 6న సీనియర్ అడ్వొకేట్ హోదా పొందారు. 2011 జులై 21న అస్సాం ప్రభుత్వ అదనపు అడ్వొకేట్ జనరల్‌గా నియమితులయ్యారు. అదే ఏడాది అక్టోబరు 17న గువాహటి హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2013 మార్చి 20న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2019 అక్టోబరు 3న బాంబే హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2021 అక్టోబరు 22న తెలంగాణ హైకోర్టుకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా 2021 అక్టోబరు 11 నుంచి పనిచేస్తున్న జస్టిస్ సతీష్‌చంద్ర శర్మ ఇకపై దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించనున్నారు. గతతొమ్మిది నెలలుగా ఎడమొహం పెడమొహంగా ఉన్న సిఎం ఎసిఆర్, గవర్నర్ తమిళసైలను చీఫ్ జస్టిస్ ప్రమాణసవీకార కార్యక్రమం కలిపింది. సిజె జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ప్రమాణస్వీకారానికి రాజ్‌భవన్ వచ్చిన సిఎం కెసిఆర్ అనివార్యంగా గవర్నర్ తమిళసైని కలువక తప్ప లేదు. సీఎం కేసీఆర్ రాజ్‌భవన్ కొన్ని నెలలుగా రాజ్‌భవన్‌వైపు చూసింది కూడా లేదు. గవర్నర్ కూడా సిఎం కెసిఆర్‌పై ఘాటుగానే విమర్శలు చేశారు. దీంతో ఇరువరి మధ్య మాటలు లేకుండా పోయాయి. తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు మంగళవారం ఉదయం రాజ్‌భవన్‌లో అడుగుపెట్టారు. దాదాపు తొమ్మిది నెలల తర్వాత ఆయన గవర్నర్ అధికారిక భవనానికి రావడం గమనార్హం. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సీఎం కేసీఆర్ హాజరయ్యారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు, తెలంగాణ సర్కార్ మధ్య గ్యాప్ పెరిగిన విషయం తెలిసిందే. అయితే.. సీజే ప్రమాణస్వీకార నేపథ్యంలో సీఎం కేసీఆర్ రాజ్‌భవన్‌కు రావడం ఆసక్తికరంగా మారింది. సీఎం కేసీఆర్, గవర్నర్ తమిళిసై ఇద్దరూ పక్కపక్కనే కూర్చున్నారు.

తెలంగాణ హైకోర్టు కొత్త సీజేగా జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో గవర్నర్ తమిళిసై రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి కేసీఆర్ హాజరయ్యారు. ఈ క్రమంలో గవర్నర్, కెసిఆర్ ఇద్దరూ పక్కపక్కనే కూర్చొన్నారు. కానీ తొలుత కేసీఆర్, తమిళిసై ఇద్దరూ ఎడమొహం పెడమొహంగానే కనిపించారు. కేసీఆర్‌ను తమిళిసై పలకరించారు. కానీ కేసీఆర్ చూసీచూడనట్టుగా వ్యవహరించారు. కేసీఆర్ వ్యవహార శైలితో గవర్నర్ సైతం మౌనంగా ఉండాల్సి వచ్చింది. అనంతరం అల్పాహారం సమయంలో మాత్రం ఇద్దరూ ఆత్మీయంగా పలకరించుకున్నట్టే కనిపించింది. గత కొంత కాలంగా ప్రగతి



భవన్ వర్సెస్ రాజ్‌భవన్ అన్నట్టుగా పరిస్థితులు మారిపోయాయి. క్రమక్రమంగా రాష్ట్రంలో రాజ్‌భవన్, ప్రగతి భవన్ మధ్య దూరం గ్యాప్ ఎవరూ పూడ్చలేని స్థాయికి చేరుకుంది. గతంలో టీఆర్ఎస్ పంపించిన కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీ ప్రతిపాదనను గవర్నర్ తిరస్కరించారు. ఇది ఇద్దరి మధ్య అభిప్రాయ బేధాలకు దారి తీసింది. అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన స్పీచ్ కాపీలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో పాటు కేంద్ర పథకాలను కూడా హైలెట్ చేస్తూ గవర్నర్ తమిళ సై ప్రసంగించడం సీఎం కేసీఆర్‌కు తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించింది. ఇది కాస్తా అగ్గికి ఆజ్యం పోసినట్టైంది. ఆ తరువాత గవర్నర్ ప్రసంగం లేకుండానే బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం వంటి నిర్ణయాలు సీఎం, గవర్నర్‌ల మధ్య మరింత దూరం పెట్టాయి. మొత్తానికి 9 నెలల తర్వాత కేసీఆర్ రాజ్‌భవన్ మెట్లెక్కారు. కానీ అక్కడ ఆయన అంటీముట్టనట్టుగానే వ్యవహరించారు.

## హైదరాబాద్ లో కుండపోత

### రోడ్లపైకి చేరిన నీరు

### పలుచోట్ల ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం

### రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు

నైరుతి రుతుపవనాల ప్రభావంతో హైదరాబాద్ లో భారీ వర్షం కురిసింది. పటాన్ చెరు, ఇస్నాపూర్, ముత్తంగి అవుటర్ రింగ్ రోడ్, శేరి లింగంపల్లి, రామచంద్రాపురం, చందానగర్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, మియాపూర్, సికింద్రాబాద్, మేడ్చల్, బాలా నగర్, కుత్బుల్లాపూర్, చింతల్, జీడిమెట్ల, జగద్గిరిగుట్ట, కొంపల్లి, సుచిత్ర, దుండిగల్, కుషాయిగూడ, దమ్మాయిగూడ, చర్లపల్లిలో వర్షం పడింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో రోడ్లపై భారీగా నీరు నిలిచిపోయింది. నాలాలు నిండిపోయి నీరంతా రోడ్లపైకి చేరింది. పలుచోట్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కాప్రా, కుషాయిగూడ, తార్నాక, లాలాపేట, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్‌లో కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసినట్లు పేర్కొన్నది. బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా జూలై 2 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని పేర్కొన్నది.బుధవారం ఉదయం వరకు మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నిజామాబాద్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, మెదక్, మహబూబ్‌నగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నారాయణపేట జిల్లాల్లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అంతర్భాగమైన లక్ష్మీ(మేడిగడ్డ) బరాజ్‌లోకి మంగళవారం వరద వచ్చి చేరుతోంది. ఇన్‌ఫ్లో 17,320 క్యూసెక్కులు వస్తుండడంతో బ్యారేజీ 10 గేట్లు ఎత్తి 15,310 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు ఏఈ షేక్‌వలీ తెలిపారు.బరాజ్ పూర్తిస్థాయి నీటి మట్టం 16.17 టీఎంసీలు కాగా ప్రస్తుతం 9.635 టీఎంసీలు నీరు ఉంది.



ధ్యప్రదేశ్ నుంచి ఛత్తీస్‌గఢ్, ఒడిశాల మీదుగా బంగాళాఖాతం వరకు 1,500 మీటర్ల ఎత్తున గాలులతో ఉపరితల ద్రోణి ఏర్పడింది. దీని ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ హెచ్చరించింది. వర్షాలు కురుస్తున్న సమయంలో ఇళ్ల నుంచి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేసింది. ఆంధ్రప్రదేశ్ లోనూ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. కొన్ని చోట్ల ఉరుములతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, యానాం, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయి. గుంటూరు, కృష్ణా జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కౌన్సిలర్ స్వరూప

**జనగామ జూన్ 28 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని 14వ వార్డు అంబేద్కర్ నగర్ లోగల ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మంగళవారం స్దానిక కౌన్సిలర్ పెర్ని స్వరూప పరిశీలించారు. పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్నం భోజనం సక్రమంగా నడుస్తుందని కౌన్సిలర్ సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షకాలం కాబట్టి మరిన్ని తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్వరూప సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, స్కూల్ మెనెజ్మెంట్ కమిటి చైర్ పర్సన్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా నిలుస్తున్న సి.ఎం.

## మానవత్వాన్ని చాటుకున్న చొప్పదండి ఎమ్మెల్యే

**కొడిమ్యాల జూన్ 28 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన దీకొండ స్వామి కుమారుడైన దీ కొండ రాజేష్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారు వైద్యానికి డబ్బులు లేక పోవడంతో ఎమ్మెల్యే రవి శంకర్ ను ఆశ్రయించారు. వారి సమస్యను విన్న వెంటనే ఎమ్మెల్యే తన మానవత్వాన్ని చాటుకుని మీకు అండగా నేను మీకు ఉన్నాను అంటూ వాళ్ళ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ద్వారా 2 లక్షల 50వేల



రూపాయల ఎల్.ఓ.సి. ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే రవి శంకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, మండల ఆర్ బి ఎస్ చైర్మన్ అంకం రాజేశం, మండల యూత్ అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, వార్డు సభ్యులు దీకొండ చంద్రశేఖర్, తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ సింగరేణి ఎంప్లాయ్ రామిడి మల్లారెడ్డి బ్రెయిన్ స్ట్రోక్‌తో జిల్లా కేంద్రంలోని ఓమెగా హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరగంటి ఆనంద్

# ఏబీవీపీ ఆధ్వర్యంలో అక్షర స్కూల్ ఎదుట ధర్నా

**తిమ్మాపూర్ జూన్28 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూర్ గ్రామంలో ఉన్న అక్షర ఇంటర్నేషనల్ కార్పొరేట్ స్కూల్ యాజమాన్యం



విద్యార్థులకు నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్ముతుందని విద్యార్థి సంఘం నాయకులు రాకేష్ ఆరోపించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులను ఎల్ఎండి ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# ఇంటర్ ఫలితాల్లో కేజీబీవి చౌడారం విద్యార్థుల ప్రభంజనం

**జనగామ జూన్ 28 (ప్రజామంటలు):** ఇంటర్ ఫలితాల్లో కేజీబీవి చౌడారం విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. ఎం.పి.సి రెండవ సంవత్సరం బి. సుజాత




937/1000, బై.పి.సి. రెండవ సంవత్సరం జి. కళ్యాణి 812/1000, ఎం.పి.సి. ప్రథమ సంవత్సరం ఎ.కావ్య 458/470, బై.పి.సి. ప్రథమ సంవత్సరం కె. తులసి 420/440 మార్కులు సాధించారు.ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాల, జూనియర్ కళాశాల చౌడారం స్పెషల్ ఆఫీసర్ దూపం రాణి, ఉపాధ్యాయినుల బృందం విద్యార్థినులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని కోరారు.

# పీవీ సేవలు చిరస్మరణీయం - కవ్వం పల్లిసత్యనారాయణ

## ఆత్మహత్య చేసుకున్న జిల్లా రైతు కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**కరీంనగర్ జూన్ 28 (ప్రజామంటలు):** మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా నేడు కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై పలువురు నాయకులతో కలిసి పీవీ నరసింహా రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, పీవీ నరసింహారావు ఈ దేశానికి దశ దిశ చూపించినటువంటి వారు, సూర్య చంద్రులు ఉన్నంత కాలం ఈ దేశ ప్రజలు వారిని స్మరించుకుంటారు, దేశం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి ఈ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినటువంటి గొప్ప మహనీయులు పీవీ నరసింహా రావు, వారు ఈ జిల్లాకు చెందిన వారు కావడం జిల్లా ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తూ, నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పీవీ నరసింహారావు గారు చేపట్టిన ఆర్థిక సంస్కరణలను తుంగలో తొక్కి సొంత విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి ప్రపంచానికి ఈ దేశాన్ని ఒక అప్పుల భారతదేశంగా చూపించే ప్రయత్నం చేస్తున్నారు, 2023 - 24లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే టీవీ ఆర్థిక సంస్కరణలను అమలు పరచి, ఈ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందు ఉంచుతామని అన్నారు.




**రైతు కుటుంబాలకు చెక్కుల పంపిణీ**

ఇటీవల వరంగల్ లో నిర్వహించిన రైతు సంఘర్షణ బహిరంగ సభకు హాజరైన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్రంలో, రైతాంగ సమస్యలతో ఆత్మహత్యలు చేసుకున్న పలు రైతు కుటుంబాలను పరామర్శించడం జరిగింది, ఈ రాష్ట్రంలో ఏ రకంగా ఆత్మహత్య చేసుకుంటున్నారో, వ్యవసాయంలో వారికి కలుగుతున్న ఇబ్బందులు ఏమిటని 25 మంది రైతు కుటుంబాలతో స్వయంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. అనంతరం వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో వారికి తాత్కాలికంగా కొంత ఆర్థిక సహాయం చేయాలనే ఏఐసిసి ఆదేశాల మేరకు పిసిసి సూచనల మేరకు జిల్లాకు చెందిన అట్టి రైతు కుటుంబాలకు నేడు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆర్థిక సహాయం మూడు కుటుంబాలకు 50,000 రూ.ల చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకెటి అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంతే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 8 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు, ఈ రాష్ట్రంలో జరిగిన ప్రతి రైతు ఆత్మహత్య ప్రభుత్వ హత్యలే, ప్రభుత్వం సకాలంలో స్పందించకపోవడం, రైతాంగ సమస్యలను పరిష్కరించకపోవడం, రైతుల వైపు కన్నెత్తి చూడకపోవడం వల్లనే తెలంగాణ రాష్ట్రంలో రైతులు గతిలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న జిల్లాలకు చెందిన మంత్రులు ప్రజా ప్రతినిధులు రైతుల కుటుంబాలను కనీసం పరామర్శించి, వారిని ఆదుకునే ఆలోచన చేసిన పాపాన పోలేదు. 2018లో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఆదుకోవడానికి 194 జీవో తీసుకువచ్చారు. రైతు బీమా తీసుకువచ్చిన తర్వాత నుండి 194 జీవో ను ఎక్కడ కూడా అమలు పరిచింది లేదు, కేవలం భూమి ఉన్న రైతులు ఆత్మహత్య చేసుకుంటే వారికి బీమా డబ్బులు చెల్లిస్తున్నారు తప్ప భూమిలేని నిరుపేద రైతులు ఆత్మహత్య చేసుకుంటే వారికి ఎ క్కడ కూడా ఒక రూపాయి సహాయం చేయడం లేదు, కాంగ్రెస్ పార్టీ పక్షాన మేము చేస్తున్న ఈ 50 వేల రూపాయల ఆర్థిక సహాయం వారి జీవితాలను మార్చక పోవచ్చు కానీ, రేపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చనిపోయిన అన్ని కుటుంబాలను గుర్తించి వారిని ఆదుకునే దిశగా మేము ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అని అన్నారు. ఆర్థిక సహాయం స్వీకరించిన రైతు కుటుంబాలు ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామానికి చెందిన తిప్పర వేణి లక్ష్మి, సిరిసేడు గ్రామానికి చెందిన రుద్ర వేణి శ్యామల మరియు బోయినపల్లి మండలం నీలోజుపల్లె గ్రామానికి చెందిన బీగుళ్ల సంతోష కుటుంబాలకు 50 వేల రూపాయల చొప్పున చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, శ్రావణ్ నాయక్, పులి అంజనేయులు గౌడ్, కుర్ర పోచయ్య, మామిడి అనిల్ కుమార్, లింగంపల్లి బాబు, రామిడి రాజిరెడ్డి, దన్న సింగ్, కూస రవీందర్, బస్వరాజ్ శంకర్, మహేశ్వర్ రెడ్డి, పులి కృష్ణ, నూనె గోపాల్ రెడ్డి, ఇర్ఫాన్, కామిడి రాజిరెడ్డి, కిరణ్, రామారావు, మొసళ్ల రామ్ రెడ్డి పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే : పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ జూన్ 28 (ప్రజామంటలు):** రామడుగు మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో నిర్వహించిన పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ



2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమ పథకాలను అమలు చేసింది.శ్రీరాం ప్రాజెక్టు ద్వారా అక్కడి భూములు ఎలాగైతే సస్యశ్యామలం అయ్యాయో, లోయర్ మానేర్ డ్యాం, మిడ్ మానేర్ తో ఇక్కడి భూములను సస్య శ్యామలం చేయడానికి వరదకాలువనజ రూపకల్పన చేసింది. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించడానికి గ్రామాల్లో ఐకెపి కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది.ఏక కాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వస్తే రెండు లక్షల రుణమాఫి చేయడానికి సిద్ధంగా ఉంది. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ అప్పుల ఊబిలోకి నెట్టబడింది. 2014 లో 60 వేల కోట్లుగా ఉన్న అప్పు ప్రస్తుతం రూ. 4 లక్షలకు చేరుకుంది. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో ఈ ప్రభుత్వం లక్షా 40 వేల కోట్లు అప్పు చేసింది. రైతులకు ఏకకాలంలో రుణమాఫి చేయలేదు. ఇన్పుట్ సబ్సిడీని ప్రక్కన పెట్టారు. డబుల్ బెడ్ రూంల ఊసే లేదు. రైతులు అకాల మరణం చెందితే5 లక్షల పరిహారం అందజేస్తున్నారు. సంతోషమే కానీ ఆ పొలంలో పని చేస్తున్న రైతు కూలీలు మరణిస్తే ఏ సహాయం చేయడం లేదు. అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు కాంగ్రెస్ ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించింది. ఈ మూడేళ్లలో అకాల వర్షాలకు పంటలు దెబ్బతింటే ఒక్క రూపాయి పరిహారాన్ని ఈ ప్రభుత్వం చెల్లించలేదు. ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేసే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమములో చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, మాజీ మంత్రి ఎమ్మెస్సార్ మనువడు మెన్నెని రోహిత్ రావు, జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ పులి ఆంజనేయులు గౌడ్, ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ వెన్నం రాజమల్లన్న, మాజీ ఎంపీపీ వంచ సుదర్శన్ రెడ్డి,మండలం కాంగ్రెస్ ప్రెసిడెంట్ బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ ప్రెసిడెంట్ నాగి శేఖర్, వెదిరె మాజీ సర్పంచ్ బాలాగౌడ్, దేశరాజ్ పల్లి సర్పంచ్ కోలా రమేష్, ఒన్నారం ఎంపీటీసీ హరీష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్లు బుచ్చన్న, మహేశ్వర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల ఆంజనేయులు గౌడ్, రామిడి రాజిరెడ్డి, నేరెళ్ల మారుతీ, పంజాల శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకటరెడ్డి, అంజన్న పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో బిజెపి సమావేశాలలో ఇతర రాష్ట్రాల సీఎంలు

## టూరిస్టులుగా భావిస్తున్నామన్న ఎమ్మెల్సీ పోచంపల్లి

**జనగామ జూన్ 28 (ప్రజామంటలు):** హైదరాబాదులో జులై 2, 3 వ తేదీల్లో జరిగే బీజేపీ జాతీయ సమావేశాలకు వచ్చే ఆ పార్టీ ముఖ్య నాయకులు, ఆయా రాష్ట్రాల సీఎం లను టూరిస్టులుగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... తెలంగాణలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను బిజెపి పార్టీ కేంద్ర మంత్రులు, సీఎంలు, నాయకులు జిల్లాల వారిగా పర్యటించి ఆయా రాష్ట్రాల్లో ఇంప్లిమెంటు చేసుకోవాలని అన్నారు. సీఎం కేసీఆర్ బి ఆర్ ఎస్ పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి జాతీయ రాజకీయాల్లో ముఖ్య భూమిక పోషిస్తున్నారని ఆందోళన చెందిన బీజేపీ హైదరాబాద్ వేదికగా కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఎద్దేవా చేశారు. అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందుతున్న హైదరాబాదును చూసి బీజేపీ బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు. అగ్నిపథ్ రద్దు చేయాలని సికింద్రాబాద్ అల్లర్ల కాల్పుల్లో మృతి చెందిన దామెర రాకేష్ కుటుంబాన్ని పరామర్శించి కాంగ్రెస్ నాయకులు సత్యాగ్రహం పేరిట ధర్నాలు చేయడం సిగ్గుమాలిన పని అని విమర్శించారు. జనగామ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి మంచి ప్రజాదరణ ఉందని, ఆయన గెలుపుకు తన సహకారం పూర్తిగా ఉంటుందని చెప్పారు. 12 నియోజకవర్గాలకు ఎమ్మెల్సీగా గెలుపొందాను. అందరి బాగోగులు చూసే వ్యక్తిని అని పేర్కొన్నారు. అధిష్టానం దగ్గర వ్యక్తిగా పార్టీ ఆదేశాల మేరకు జనగామలో ఇన్ చార్జి గా పనిచేశానని, జనగామ ఎమ్మెల్యే టికెట్ రేసులో తాను ఉన్నట్లు వస్తున్న దుష్ప్రచారంలో నిజం లేదని తెలిపారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి నాయకత్వంలో జనగామ నియోజకవర్గ బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుందని, గత 20 ఏళ్లుగా సీఎం కేసీఆర్ తో వెంట నడుస్తూ...అదే క్రమంలో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తో సైతం తనకు అనుబంధం ఉందని, నాటి తెలంగాణ ఉద్యమంతో



పాటు జిల్లా పోరాటం వరకు ముత్తిరెడ్డి జనగామ ప్రజలతో మమేకమై ఉన్నారని, ఎనిమిది ఏళ్ల కాలంలో సైతం ఈ ప్రాంత అభివృద్ధికి ముత్తిరెడ్డి కృషి మరువలేనిదని కితాబు ఇచ్చారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సంపూర్ణ సహకారం ఉంటుందని, జనగామ నియోజకవర్గంలో తాను పోటీ చేస్తున్నట్లు వస్తున్న వార్తలను ఎవరూ కూడా నమ్మవద్దని ఆయన అన్నారు.



# అంగన్వాడీ టీచర్స్‌కి పోషణ ట్రాకర్‌పై శిక్షణ

**గొల్లపల్లి జూన్ 28 (ప్రజామంటలు):** గొల్లపల్లి రెడ్డి ఫంక్షన్ హాల్ లో అంగన్వాడీ టీచర్స్ కి పోషణ ట్రాకర్ పైన శిక్షణ ప్రొజెక్టర్ ద్వారా చూపించి చెప్పడం జరిగినది. అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషణ ట్రాకర్ అంగన్వాడి కేంద్రంలో రోజు వారి కార్యక్రమాలు ఆన్లైన్ ద్వారా నమోదు చేయడము జరుగుతున్నది. గర్భవతులు బాలింతలు పిల్లలు రిజిస్ట్రేషన్స్ మరియు రోజువారి హాజరు ప్రీస్కూల్ కార్యక్రమాలు గృహ సందర్శనలు పిల్లల బరువు లు ఎత్తులు జబ్బ చుట్టుకొలతలు విహెచ్ఎస్ఎన్డి వీటిపైన పోషణ ట్రాక్టర్లు ఎంట్రీ చేసే విధానం డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ బీ. నరేష్ వివరించి చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమానికి సిడిపిఓ నరసింగ రాణి, సూపర్వైజర్ మమత, బ్లాక్ కోఆర్డినేటర్ లక్ష్మణ్, ఐసి పి. ఎస్. గంగాధర్ మనోజ్ అంగన్వాడీ టీచర్స్ అందరూ హాజరైనారు.

# మోడి సభ విజయవంతం కావాలని హనుమాన్ ఆలయంలో పూజలు

**జనగామ జూన్ 28 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంతరెడ్డి ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని గణేష్ వాడ హనుమాన్ మందిరంలో జూలై 3న హైదరాబాదులో జరిగే ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలని మంగళవారం పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దశమంత రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో భారీ బహిరంగ సభ జరుగుతుందని, ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా హాజరయ్యే సభకు జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి



రాష్ట్ర ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శులు సముద్రాల సందీప్, సంపత్, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు శ్రీనివాస్, చంద్రం ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గోధుమల అశోక్, జిల్లా ప్రచార కార్యదర్శి జగదీష్, పట్టణ ఉపాధ్యక్షులు జయంతి విజయ్, యువమోర్చా పట్టణ అధ్యక్షులు క్రాంతి పాల్గొన్నారు.

# నేడు ఇందుర్తిలో సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం

**చిగురుమామిడి జూన్ 28 (ప్రజామంటలు):** నేడు ఇందుర్తిలో సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం ఎమ్మెల్యే సతీష్ కుమార్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ చేతుల మీదుగా మండలంలోని ఇందుర్తి గ్రామంలో దాతల సహకారంతో 32 కెమెరాలను ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎస్సై దాస సుధాకర్ తెలిపారు కెమెరా లను గ్రామం చౌరస్తాలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటిని గ్రామంలోని నేడు స్థానిక ఎమ్మెల్యే




ఓడీతల సతీష్ కుమార్ కరీంనగర్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు. కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ప్రజాప్రతినిధులకు గ్రామపంచాయతీ పాలకవర్గం కి దాతల అందరికీ ఎస్.ఐ. కృతజ్ఞతలు తెలిపారు. ఇకనుండి గ్రామమంతా నిఘా నీడలో ఉంటుందని ప్రతి ఒక దృశ్యాన్ని కెమెరా ద్వారా చిత్రీకరిస్తామని తెలిపారు.



మేము సైతం ఫౌండేషన్ అధ్యక్షుడు తుంగ కౌశిక్ ఆధ్వర్యంలో మంగళవారం మాయా డెకోలం షాప్ యజమాని రాధా కిషన్ దినేష్ కుమార్ అమిత్ కుమార్. జనగామ జిల్లా గ్రీన్ మార్కెట్ వద్ద నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు అన్నదానం. పాల్గొన్న ఫౌండేషన్ ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు గన్ను కార్తీక్, ఎం.డి.అబ్బాస్, అసర్ల సుభాష్, గుంటి సాయి, రుద్ర, అనూష, ప్రసన్న కుమార్.

# ఘనంగా పివి నర్సింహరావు జయంతి

**కోరుట్ల టౌన్ జూన్ 28 (ప్రజామంటలు):** మంగళవారం కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు కొంతం రాజాం తిరుమల గంగాధర్ లు మాట్లాడుతూ పి.వి తెలుగు బిడ్డ, తెలంగాణ వాది, 1957 లో ఎమ్మెల్యేగా తొలి విజయం సాధించి తర్వాత ముఖ్యమంత్రి,



కేంద్ర మంత్రి, ప్రధానమంత్రి గా తనదైన ప్రత్యేక ముద్ర వేశారన్నారు. భారతదేశం అత్యంత క్లిష్ట మైన ఆర్థిక సంక్షోభంలో ఉన్నపుడు భారత దేశ ప్రధానిగా పగ్గాలు చేపట్టిన తెలుగుతేజం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు తుపాకుల బాజన్న, బన్న రాజేష్, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, సహాయ కార్యదర్శి చిటిమెల్లి రంజిత్, కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్, నాయకులు జాగిలం భాస్కర్, మ్యాదరి లక్ష్మణ్, తుమ్మనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పివి ఆర్థిక దార్శనికత ఎప్పుడూ అవసరమే !

ఆధునిక భారతంలో ఆర్థిక సంస్కరణలను మనదేశం అవలబించడం వల్లనే ఇవాళ మనమంతా ఈ స్థితిలో ఉన్నాం అని చెప్పుకోవడానికి దివంగత ప్రధాని పివి నరసింహారావును నిత్యం స్మరించుకోవాల్సింది. ఆర్థిక సంస్కరణలను ప్రతిపాదించినప్పుడు యధావిధిగానే కమ్యూనిస్టులు వ్యతిరేకించారు. అయితే ఆయన ధైర్యంగా వీటిని ముందుకు తీసుకుని వెళ్లిన ధీశాలి. పివి సంస్కరణలతో ప్రపంచంతో వాణిజ్యం పెరగడమే గాకుండా, మన యువత విదేశాలకు చదువులకు,ఉద్యోగాలకు వెళ్లగలిగే అవకాశాలను అందిపుచ్చుకున్నారు. దేశం తీవ్ర ఆర్థికసంక్షోభంలో ఉన్నప్పుడు ,ఊహించని రీతిలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి మార్కెట్ సరళీకరణ విధానాన్ని రూపొందించి భారత్‌కు మార్గాన్ని చూపారు. ఇప్పుడా మార్గంలోనే మన ఆర్థిక వ్యవస్థ నడు స్తోంది. ఆయన చూపిన బాట నుంచి పక్కకు తప్పినప్పుడల్లా మళ్లీ సంక్షోభాలు ఎదుర్కొంటున్నాం. యావత్ ప్రపంచం కరోనా సంక్షోభం ఎదుర్కొంటున్న ప్రస్తుత పరీక్షా కాలంలో సామాన్య మానవుడి మనుగడే ప్రశ్నార్థక మవుతున్నది. కరోనా సంక్షోభ సమయంలో,ఆర్థిక వ్యవస్థ గాడితప్పుతున్న నేపథ్యంలో, ప్రతి ఒక్కరికీ పీవీ ఆర్థిక సంస్కరణలే గుర్తుకు వస్తాయి. రాజనీతిజ్ఞత, ఆర్థిక సంస్కరణాభిలాష అన్నవి ప్రతిభ ఉండి అమలు చేయగల ధైర్యం ఉన్న నేతకు మాత్రమే సొంతం. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటికి దేశాన్ని కుదిపి వేస్తున్న ఆర్థిక సంక్షోభాన్ని చాకచక్యంగా పరిష్కరించి, దేశానికి బంగారు బాట వేసిన ధీశాలి పివి నరసింహారావు. దేశానికి అవసరమైన ఆర్థిక,రాజకీయ సంస్కరణలతో ముందుకు సాగిన రాజనీతి జ్ఞుడు పీవీ. కానీ ఆయన సంస్కరణలను మరింత ముందుకు తీసుకుని వెళ్లేలా తరవాతి ప్రభుత్వాలు విఫలం అయ్యాయి. పదేళ్లపాటు యూపిఎ ప్రభుత్వంలో ప్రధానిగా ఉన్న నాటి ఆర్థికమంత్రి మన్మోహన్ సింగ్ కూడా మళ్లీ వీటిని సమర్థంగా ముందుకు తీసుకుని వెళ్లలేదు. నేటి ప్రధాని మోడీ హయాంలో కూడా ఆర్థిక విధానాలు సక్రమంగా అమలు కావడం లేదు. బ్యాంకులు దివాళా తీయడం మొదలు, బ్యాంకులకు లక్షల కోట్లు ఎగవేసిన కొందరు విదేశాలకు ఉడాయించారు. ఇలాంటి చర్యలను నిరోధించేలా మోడీ చర్యలు తీసుకోవడం లేదు. పారిపోయిన వారిని వెనక్కి రప్పించి కఠిన చర్యలు అవలంబించడం లేదు. ఎందరో ఎంపిలు, మంత్రుల్లో ఆర్థిక ఎగవేతదారులు ఉన్నా వారిపై చర్యలు తీసుకోవడం లేదు. అందుకే ఆనాటి పరిస్థితులను నేటితో పోల్చుకోవాల్సి వస్తుంది. పివి తీసుకున్న నిర్ణయాల వల్ల సామాన్యులకు కూడా మేలు జరిగింది. రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వాలు కలిగిన వారు బహు అరుదుగా వస్తుంటారని పివి నాడు పివి నిరూపించారు. అలాగే పదవుల కోసం వెంపర్లాడుతున్న నేటి రాజకీయాల్లో పదవులు వాటంతటవే వెతుక్కుంటూ రావడం...వాటికి వన్నె తేవడం కూడా పివికి మాత్రమే దక్కింది. పివి అనే మహానుభావుడు రాకుంటే భారత ఆర్థికస్థితి ఏమయ్యేదో అన్న భయం ఇప్పుడు కలుగుతోంది. అలాంటి మహానుభావుడు పివి రూపంలో భారతదేశానికి సాక్షాత్కరించడం కూడా దేశం చేసుకున్న అదృష్టంగా చూడాలి. భారతదేవ ఆర్థికి స్థితిగతులను బేరీజు వేసుకున్నప్పుడు పివికి ముందు పివి తరవాత అన్న లెక్కలు వేసుకునే స్థితి మనది. రాజకీయాల్లో రాణించడం కోసం ఎత్తులు పైపై ఎత్తులు వేస్తూ..ఎదుటి వారిని బురిడీ కొట్టించడం అవసరమైతే ప్రత్యర్థులను మట్టుపెట్టడం లాంటి నేటితరం రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వం కలిగిన మహానుభావుడు దివంగత పివి నరసింహారావు. ఆయన రాజకీయాల్లో స్వశక్తితతో,ప్రతిభతో రాణించారే తప్ప అడుగులకు మడుగులు ఒత్తి రాలేదు. అలాంటి వ్యక్తిని నీచాతినీచంగా అవమానించిన ఘనత సోనియా



నాయకత్వంలోని నేటి కాంగ్రెస్ పార్టీది. దానిని మరచిన నేతలు నేడు ఆయనకు నివాళి అర్పిం చేందుకు పోటీ పడుతున్నారు. పివి కాంగ్రెస్‌కు ఎంతో పేరు తెచ్చారు. ఆయన పాలనా సంస్కరణల తో దేశానికి అలాగే కాంగ్రెస్ పార్టీకి చరిత్రలో లిఖించదగ్గ ఘట్టాలను అందించారు. అలాంటి మహానుభావుడి సేవలను కాదని ఆయనను తృణీకరించిన తీరుకు కాంగ్రెస్ ఇప్పటికీ పశ్చాత్తాపం చెందడం లేదు. పీవీ జీవిత కాలంలో అనేక సందర్భాలలో అవమానింది. ఆయనను తక్కువగా అంచనా వేసిన కాంగ్రెస్ ఇక ఎప్పటికీ కోలుకోదని ఇప్పటికే రుజపువయ్యింది. ఆయనకు చేసిన అవమానం అంతాఇంతా కాదు. కానీ పదవుల కోసం వెంపర్లాడే వారు పివిని ఆవమానించినా పట్టించు కోకుండా మిన్నకుండి ఇవాళ ఆయన గురించి మాట్లాడుతున్నారు. రాజకీయాల్లో స్థితప్రజ్ఞత ఉన్న అరుదైన నేతల్లో పివి ముందుంటారు. ఆయన స్వార్థం కోసం ఏనాడూ రాజకీయాలు చేయలేదు. అలాగే ఆయనలోని స్వార్థం దేశానికి మంచి చేయాలన్న తపన తప్ప మరోటి కాదు. అపర చాణుక్యుడు అంటూ ఆయనను కీర్తించినా రాజకీయాల కోసం తన చాణక్యాన్ని ఎప్పుడూ ప్రదర్శించలేదు. సానుకూల, ప్రతికూల రాజకీయాలను ఆమూలాగ్రం ఔపోసన పట్టిన ఘటికుడు ఆయన. అందుకే వాటిని అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా పాలన చేసి..తిరుగలేని నేతగా రుజువు చేసుకున్నారు. నిజానికి పివి హయాం తరవాత సంకీర్ణాలు మొదలయ్యాయి. పివి కూడా ఆనాడు సంకీర్ణ రాజకీయాలకు తెరతీసి ఉంటే దేవేగౌడ స్థానంలో మళ్లీ పివియే ప్రధాని అయ్యేవారు. తనకున్న స్థానాలతో తానే మరోమారు ప్రధానిగా అయ్యేందుకు సంకీర్ణ రాజకీయాలు నెరపి ఉంటే భారత చరిత్ర మరోలా ఉండేది. అయినా ఆయన పాలనా కాలం ఓ స్వర్ణయుగం. ముఖ్యమంత్రిగా,కేంద్రమంత్రిగా,ప్రధాన మంత్రిగా,ఆర్థిక సంస్కరణలను అద్వితీయంగా అమలుపరిచిన పాలనాదక్షుడిగా పీవీ నరసింహారావు చరిత్ర సృష్టించారు. అందుకే బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన చరిత్ర పుటల్లో నిలిచిపోతారు. ఆయన పాలనా ఫలితాలు, ఫలాలు నేటికీమనమంతా అనుభవిస్తూనే ఉన్నాం. వాటి నుండి పాఠాలు నేర్చుకోవడంలో మాత్రం వెనకబడి ఉన్నాం. భారత రాజకీయాలకు కొత్త అర్థాలు చెప్పి..దేశం కోసం పనిచేయడమే కర్తవ్యంగా భావించిన సదా స్మరనీయుడు మన పివి నరసింహారావు అని చెప్పకతప్పదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# కాకమ్మ పాట

ఆ అడవిలో పక్షులన్నీ సమావేశమయ్యాయి.వాటికి గద్ద రాజుగా ఉంది. "ప్రతి యేడు మనం వనమహోత్సవం జరుపుకుంటున్నాం.అదే విధంగా ఈ యేడు కూడా జరుపుకోవాలి.దానికి ఇంకా రెండు నెలల సమయం ఉంది " అని చెప్పింది.

" వనమహోత్సవంలో అందరూ ఒక పాట పాడాలని " రామచిలక అంది.

" ఓ మేము కూడా ఆ ప్రయత్నం లోనే ఉంటాం

మా పాట అలకిస్తారా " అంది కాకి.

దానికి పక్షులన్నీ నవ్వాయి. చిన్న బుచ్చుకుంది కాకి పరివారం.

"నువ్వు ఎప్పుడు మధురంగా పాడలేవు నీ బొంగురు గొంతు అందరికి పరిచయమే. పైగా నువ్వు పాడుతుంటే కాకి గోల అంటారు" అంది.ఆ మాటకు కాకులు తలవంచుకున్నాయి.

"సాధన చేస్తే కాకులు కూడా మీ అంత మధురంగా పాడగలవు తెలుసా "అంది పావురం. "ముందు వాటికి శిక్షణ ఎవరు ఇస్తారు? ఆ తర్వాత పాట సంగతి " గెలి చేస్తూ అంది కోకిల.

"నేనే వాటికి మంచి పాట నేర్పుతాను వన మహోత్సవం లో కాకమ్మ పాడే పాట అద్భుతంగా ఉంటుంది తెలుసా"! అంది రామచిలక. దానికి కోకిల నవ్వి ఆ కాకమ్మ కు పాట నేర్పించి నువ్వు అలసిపోవాల్సిందే తప్పా ఎటువంటి ఫలితం ఉండదు" అంది.

"అదీ చూద్దువు గాని లే "అంది రామచిలక. ఆ రోజు నుంచి రామచిలక ఓ కాకమ్మను ఎంచుకుని ఓ ఎత్తైన కొండ మీదకు పిలుచుకు పోయి పాటను నేర్పడం మొదలు పెట్టింది.ముందు కాస్త ఇబ్బంది పడిన కాకమ్మ సాధనతో చక్కగా పాడటం నేర్చుకుంది. "వనమహోత్సవం లో నీ పాటే అద్భుతంగా ఉండాలి "అంది రామచిలక.

"ఓ "అంటూ తలూపింది కాకమ్మ.

వనమహోత్సవం రానే వచ్చింది. పక్షులన్నీ తమ గానం తో అలరిస్తున్నాయి.అప్పటికి కాకమ్మ అక్కడికి రాలేదు. కోకిల వంతు



రాగానే పక్షులన్నీ కేరింతలు కొట్టాయి. అలా కేరింతలు కొడుతున్న సందర్భంలో ఓ మృదు మధుర గానం తో ఎక్కడో చెట్ల కొమ్మల గుబురు నుంచి వినపడింది.ఆ రాగాన్ని వినగానే పక్షులన్నీ మంత్ర ముగ్దులైనాయి.

అలా రాగం తీస్తూ చెట్టు గుబురులోనుంచి బైటకు వచ్చింది కాకమ్మ. ఆ పాట,రాగం విని పక్షులన్నీ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నాయి. కోకిలకు అంత పట్టలేదు.అది ఆశ్చర్యంగా గొంతు తెరచి కాకమ్మ వైపే చూస్తోంది. ఎక్కడా త్రోటు పడక అద్భుతమైన రాగం, పాట అందరిని అలరించింది కాకమ్మ. పక్షులన్నీ ప్రశంసలు తో ముంచెత్తాయి కాకమ్మను. కోకిల తల వంచుకుంది. రామచిలక కోకిలను ఉద్దేశించి

" నీ ఒక్కదానివే బాగా పాడతానని విర్రవీగకూడదు.సాధన చేస్తే ఎంత వారైనా చక్కగా పాడ గలరు " అంది. ఆ మాటకు క్షమించమని వేడుకుంది కోకిల.

"ఈరోజు నుంచి మనమందరం ఇక ప్రతి యేడు ఇలాగే పాటల తో వేడుక చేసుకుందాం" అంది గద్ద.

– కనుమ ఎల్లారెడ్డి
93915 23027

## పివికి భారతరత్నపై బిజెపి మౌనం వీడాలి

### రాష్ట్ర నేతలు పివికి గౌరవంపై మాట్లాడాలి
### పివిని విస్మరిస్తే తెలుగు ప్రజలు హర్షించరు

హైదరాబాద్,జూన్28 : అరుదైన రాజకీయ వ్యక్తిత్వం కలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి పివి నరసింహారావుకు భారతరత్న ప్రకటించడంలో నేటికీ రాజకీయాలు ప్రదర్శిస్తున్నారు. సోనియా నేతృత్వం లోని యూపిఎ పదేళ్ల కాలంలోనూ..ఇప్పుడు మోడీ ఎనిమిదేళ్ల కాలంలోనూ రాజకీయంగా ఆయనను పక్కన పెట్టారు. బతికి ఉన్నప్పుడే ప్రణబ్ ముఖర్జీకి భారతరత్న ఇవ్వడంలో చొరవచూపిన ప్రధాని మోడీ ఎందుకనో పివిని విస్మరించారు. రాజకీయాలకు ఓ హద్దు ఉండాలి. మన్మోహన్ పదేళ్లు ప్రధానిగా ఉన్నా సోనియా చేతిలో కీలుబొమ్మగా పివిని స్మరించుకోవడానికి కూడా భయపడే వారు. ఎనిమిదేళ్లయినా పివి గురించి బిజెపి ప్రభుత్వం పెద్దగా పట్టించుకోవడం లేదు. ఎందరికో వెతికివెతికి భారతరత్న ఇచ్చిన ్రధాని మోడీ పివికి మాత్రం ఆ గౌరవాన్ని ఇవ్వలేకపోయారు. చివరకు పివి మంత్రివర్గంలో పనిచేసిన దివంగత ప్రణబ్ ముఖర్జీకి కూడా భారతరత్నను అందచేశారు. కానీ పివిని మాత్రం మరచిపోవడం దారుణమైన విషయంగానే చూడాలి. కాంగ్రెస్ ఎలాగూ పివిని గుర్తించలేదు. కనీసం బిజెపి అయినా గుర్తించక పోవడం ఆ పార్టీ దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. పివికి భారతరత్న ఇవ్వడమన్నది మనలను మనం గౌరవించు కున్నట్లే. త్వరలో హైదరాబాద్ వేదికగా బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాలు జరుగబోతున్నాయి.

తెలంగాణలో పాగా వేయాలనుకుంటున్న బిజెపి ఇక్కడి నేతను స్మరించుకోవడానికి ఇదే సరైన సమయం. ఆజాదీకా అమృత మహోత్సవాల వేళ ఆయనకు భారతరత్న ఇచ్చే విషయమై చర్చించాలి. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి, ఇటీవలే రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన లక్ష్మణ్, ఆపార్టీ నేతలు తరుణ్ చుగ్,బండి సంజయ్ లాంటి వారు పివికి భారతరత్నపై చర్చించాలి. పివి దేశానికి చేసని సేవలకు గాను ఆయనకు గుర్తింపును ఇవ్వాలి. పివికి భారతరత్న ప్రకటిస్తే దానికే అందం,విలువ పెరుగుతుందని గుర్తించాలి. అయితే మోడీ సర్కార్ పివిని తక్కువ చేసి చూసినంత మాత్రాన పివి వ్యక్తిత్వానికి వచ్చిన నష్టం ఏమీ లేదు. పివి శతజయంతి ఉత్సవాలను జరుపుకోవడం ద్వారా తెలంగాణ సిఎం కెసిర్ ఆ మహానుభావుడి పట్ల తనకున్న కృతజ్ఞతను చాటుకున్నారు. ఏడాది పొడవునా అనేక కార్యక్రమాలు చేస్తూ పోయారు. నెక్లెస్ రోడ్ద పేరును పివి మార్గ్ నామకరణం చేసి, ఆయన కాంస్య విగ్రహాన్ని ప్రాంభించారు. ఆయనకు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఇలా చేస్తున్న తరుణంలో ఢిల్లీ పెద్దలు కనీసంగా కూడా స్మరించకపోవడం దారుణం కాక మరోటి కాదు. ఎగిరెగిరి పడుతున్న బిజెపి నేతలు ఇప్పుడు కూడా పివి గురించి మాట్లాడక పోతే వారిని జాతి క్షమించదు. తెలంగాణకు అదిచేసాం..ఇది చేసామని గొప్పలు చెబుతున్న వారెవరూ పివికి భారతరత్న ఇవ్వాలని పట్టుబట్టలేదు. ఒకవేళ పివిని కాంగ్రెస్ నేతగా చూసి ఆయనను విస్మరిస్తే అది భిజెపి భావదారిద్ర్యం తప్ప మరోటి కాదు. రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వాలు కలిగిన వారు బహు అరుదుగా ఉంటారనడానికి పివి జీవితమే ఓ పాఠం. పదవుల కోసం,రాజకీయాల కోసం దేశాన్ని తాకట్టు పెట్టే నేతలున్న రోజుల్లో భారత్‌కు ఓ అణిముత్యం లాంటి నేత దొరికాడంటే అది ఓ పివి తప్ప మరొఒకరు కాదు. లాల్‌బహద్దూర్ శాస్త్రి తరవాత అంతటి అరుదైన వ్యక్తిత్వం ఉన్న మహానుభావుడు పివి మాత్రమే. అలాగే పదవుల కోసం వెంపర్లాడుతున్న నేటి రాజకీయాల్లో పదవులు వాటంతటవే వెతుక్కుంటూ రావడం...వాటికి వన్నె తేవడం కూడా బహు అరుదు. ప్రపంచ దేశాల్లో పరువు పోయేలా భారత ఆర్థికస్థితి చిక్కుకున్న దశలో దానిని కాపాడేందుకే వచ్చాడా అన్న రీతిలో మహానుభావుడి రూపంలో పివి భారతదేశానికి ప్రధాని కావడం అన్నది మనదేశం చేసుకున్న సుకృతం కాక మరోటి కాదు. ప్రధాని రూపంలో కష్టకాలంలో మన రాజకీయాల్లో పివి సాక్షాత్కరించడం కూడా దేశం చేసుకున్న అదృష్టంగా చూడాలి. భారతదేశ ఆర్థికి స్థితిగతులను బేరీజు వేసుకున్నప్పుడు పివికి ముందు పివి తరవాత అన్న లెక్కలు వేసుకునే స్థితి మనది. అలాంటి వ్యక్తిని నీచాతినీచంగా చూసిన ఘనత సోనియా నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీది. ఆ మహానుభావుడి సేవలను కాదని ఆయనను తృణీకరించిన తీరుకు ఇప్పుడు కాంగ్రెస్ తగిన మూల్యాన్నే చెల్లించుకుంటోంది. పీవీ జీవిత కాలంలో అనేక సందర్భాలలో, ఆయనను తక్కువగా అంచనా వేసిన కాంగ్రెస్ ఇక ఎప్పటికీ కోలుకోదు. దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు ,ఊహించని రీతిలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి మార్కెట్ సరళీకరణ విధానాన్ని రూపొందించి భారత్‌కు మార్గాన్ని చూపారు.ఇప్పటికైనా పివిని గుర్తుంచుకునేలా కేంద్రం ఆయనకు భారతరత్న ఇవ్వడంతో పాటు, ఆయన పేరు చిరస్థాయిగా నిలిచే కార్యక్రమాలను చేపట్టాలి. అది బిజెపికే గౌరవం కాగలదు. బిజెపి కార్యవర్గ సమావేశాల్లో పివి గురించి ప్రస్తావించాలి. అప్పుడే బిజెపికి కూడా గౌరవం దక్కుతుంది.

# భారతీయ గణాంకాల పితామహుడు మహలనోబిస్

## భారత ఆర్థిక వ్యవస్థ దిశానిర్దేశకుడు మహలనోబిస్

### జూన్ 29... పి.సి.మహలనోబిస్ జయంతి

ప్రశాంత్ చంద్ర మహలనోబిస్ (1893 జూన్ 29 – 1972 జూన్ 28) భారతీయ శాస్త్రవేత్త, అనువర్తిత గణాంకశాస్త్రవేత్త. భారత ప్రణాళిక వ్యవస్థకు పితామహుడు జవహర్ లాల్ నెహ్రూ అయితే, భారత ప్రణాళిక పథానికి పి.సి.మహలనోబిస్ నిర్దేశకుడిగా ప్రసిద్ధిచెందాడు. అతను గణాంక కొలత అయిన "మహలనోబిస్ డిస్టెన్స్" ద్వారా గుర్తింపబడ్డాడు. ఆయన భారతదేశ మొదటి ప్లానింగ్ కమీషన్ సభ్యుడు. ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్ ను స్థాపించాడు. 1893లో కోల్‌కతలో జన్మించిన మహలనోబిస్ భౌతిక శాస్త్రంలో శిక్షణ పొంది, అధ్యాపకుడిగా, ప్రిన్సిపాల్ గా రిటైరైనాడు. అతనికి గణాంక శాస్త్రంలో కల ఆసక్తి కారణంగా ఆ రంగంలో నైపుణ్యం సాధించి చివరికి ఆ రంగంలోనే జగత్ప్రసిద్ధి చెందినాడు. గణాంక శాస్త్ర రంగంలో అతని సేవలకు గుర్తింపుగా లండన్ లోని రాయల్ సొసైటీ పెల్లోగా ఎన్నికయ్యాడు. 1946లో ఐక్యరాజ్య సమితి గణాంక శాస్త్ర కమిషన్ సభ్యుడిగా, 1949లో కేంద్ర మంత్రివర్గపు గణాంక శాస్త్ర గౌరవ సలహా దారుడిగా నియమించ బడ్డాడు. 1950లో నేషనల్ శాంపిల్ సర్వే స్థాపనలో మహలనోబిస్ కీలకపాత్ర వహించాడు. 1949 జాతీయాదాయ కమిటీ చైర్మెన్ గా మహలనోబిస్ జాతీయాదాయ గణాంకాలకు ప్రాతిపదిక స్వరూపాన్ని ఇచ్చాడు. 1955 నుండి 1967 వరకు ప్రణాళిక సంఘం సభ్యుడిగా తన సేవలందించాడు. రెండో పంచవర్ష ప్రణాళిక రూపకల్పనలో అతని కృషి అనిర్వచనీయం. భారీ పరిశ్రమలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ఆ ప్రణాళిక నమూనా మహలనోబిస్ నమూనా గా ప్రసిద్ధిగాంచింది.

1893 జూన్ 29 న కోల్‌కతలో జన్మించిన మహలనోబిస్ పూర్తి పేరు ప్రశాంత్ చంద్ర మహలనోబిస్. ఆయన పూర్వీకుల స్వస్థలం నేటి బంగ్లాదేశ్ ప్రాంతం. జీవనోపాధి కోసం మహలనోబిస్ తాత కోల్‌కత ప్రాంతానికి చేరి స్థిరపడ్డాడు. మహలనోబిస్ బాల్యం, విద్యాభ్యాసం కూడా కోల్‌కత లోనే కొనసాగింది. ప్రెసిడెన్సీ కళాశాలలో ఆయనకు జగదీష్ చంద్రబోస్, ప్రఫుల్ల చంద్ర రే బోధించారు. 1912లో భౌతిక శాస్త్రం (ఆనర్స్) లో పట్టభద్రుడయ్యాడు. మహలనోబిస్ 1913 లో లండన్ బయలుదేరి కేంబ్రిడ్జ్ లోని కింగ్స్ కాలేజీలో చేరాడు. గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం అభ్యసించాడు. గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్‌ను విశ్వ విద్యాలయంలో కలిశాడు. అభ్యసనం పూర్తి కాగానే మహలనోబిస్ కోల్ కత లోని ప్రెసిడెన్సీ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకుడిగా ప్రవేశించాడు. 30 సంవత్సరాల పాటు సేవలందించి చివరగా ప్రిన్సిపాల్ గా రిటైరయ్యాడు.

పి.సి.ఎం గా స్నేహితులచే పిలువబడిన ఆయన, ప్రమథ నాథ్ బెనర్జీ (మింటో ప్రొఫెసర్ ఆఫ్ ఎకనామిక్స్), నిఖిల్ రంజన్ సేన్ (ఖైరా ప్రొఫెసర్ ఆఫ్ అప్లైడ్ మ్యాథమెటిక్స్) మరియు సర్ ఆర్ఎస్ ముఖర్జీలతో కలిసి, మహలనోబిస్ 1932 లో ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ ను స్థాపించారు. ఆ సంస్థ 1959 లో జాతీయ



ప్రాముఖ్యత కలిగిన సంస్థగా ప్రకటించ బడింది. 1933లో భారత గణాంక శాస్త్ర పత్రిక సాంఖ్య ప్రచురణను ఆయన ప్రారంభించాడు. 1940 లలో శాంపిల్ సర్వే మీద అతను సాగించిన పరిశోధనల ఫలితంగా 1950లో నేషనల్ శాంపిల్ సర్వే స్థాపితమైంది.

ప్రెసిడెన్సీ కళాశాల అధ్యాపకుడిగా ఉన్నపుడే గణాంక శాస్త్రజుడిగా ప్రసిద్ధిచెందాడు. అతను గణాంక శాస్త్రంలో చేసిన సేవలకు గుర్తింపుగా 1945లో లండన్ లోని రాయల్ సొసైటీ ఫెలోగా ఎన్నికయ్యాడు. 1946లో ఐక్యరాజ్య సమితి గణాంక కమిషన్ సభ్యుడిగా నియమించ బడ్డాడు.1949లో కేంద్ర మంత్రివర్గపు గణాంక శాస్త్ర గౌరవ సలహాదారుడిగా నియమించ బడ్డాడు. దీనితో దేశానికి ఆర్థిక, గణాంక సేవలందించడానికి అవకాశం లభించింది. 1950 ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అధ్యక్ష ఉపన్యాసంలో జాతీయ ప్రణాళిక విధానంలో గణాంక శాస్త్రం అంతర్భాగం అని పేర్కొన్నాడు. భారతీయ గణాంక సంస్థ (ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్) స్థాపనలో ప్రముఖ పాత్ర వహించాడు. స్థూల జాతీయోత్పత్తి, సంబంధిత ఇతర అంశాలను అంచనా వేయడం ఈ సంస్థ బాధ్యత. జాతీయాదాయ కమిటీ చైర్మెన్ గా మహలనోబిస్ జాతీయాదాయ లెక్కలకు ప్రాతిపదిక స్వరూపాన్ని రూపొందించాడు. సోవియట్ యూనియన్ ప్రణాళిక విధానానికి ప్రభావితుడైన జవహర్ లాల్ నెహ్రూ దేశంలో కూడా ఒక ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టు దశలో పి.సి.మహలనోబిస్ ప్రణాళిక విధాన రంగంలో ప్రవేశించాడు. 1950లో ప్రణాళిక సంఘం స్థాపితమైనప్పటి నుంచి గణాంక శాస్త్ర సలహాదారుడిగా సేవలందించాడు. 1955 నుండి 1967 ప్రణాళిక సంఘం సభ్యుడిగా నియమించ బడ్డాడు. ముఖ్యంగా భారీ పరిశ్రమలకు ప్రాముఖ్యం ఇచ్చిన రెండో పంచవర్ష ప్రణాళిక రూపకల్పనలో పి.సి.మహలనోబిస్ పాత్ర అనిర్వచనీయం. ఇది మహలనోబిస్ నమూనాగా ప్రసిద్ధి చెందినది. వర్తమాన ఆర్థిక వ్యవస్థకు ఉపయోగ కరమైన ప్రమాణాలను మహలనోబిస్ రెండో పంచవర్ష ప్రణాళికలో ప్రవేశ పెట్టాడు. ప్రణాళిక ఆలోచనలకు నిర్దిష్ట రూపం కల్పించడంలో మహలనోబిస్ ఎంతో సహకరించాడు. రవీంద్రనాథ్ ఠాగూర్‌కు కార్యదర్శిగా పనిచేశాడు. విశ్వ భారతి విశ్వ విద్యాలయంతో కూడా సంబంధం కలిగి ఉన్నాడు.

1944లో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి వెల్డన్ మెడల్ పురస్కారం సొంతం చేసుకున్నాడు. 1945లో లండన్ లోని ఫెలో ఆఫ్ ది రాయల్ సొసైటీ సభ్యత్వం పొందాడు. 1957లో అంతర్జాతీయ గణాంక సంస్థ గౌరవ అధ్యక్షుడిగా హోదా పొందాడు. 1968లో భారత ప్రభుత్వము పద్మ విభూషణ్ పురస్కారం చే గౌరవించింది. భారత ఆర్థిక వ్యవస్థకు దిశానిర్దేశం చేసిన మహలనోబిస్ తన డెబ్బై తొమ్మిదవ పుట్టినరోజుకు ఒక రోజు ముందు, జూన్ 28, 1972 న మరణించాడు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, మహలనోబిస్ గౌరవార్థం జూన్ 29 ను జాతీయ గణాంక దినోత్సవంగా ప్రకటించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# లక్నేపల్లిలో జన్మించిన పివి

## సామాన్యుడి నుంచి ప్రధాని పదవి పొందిన వరకు ప్రస్థానం

వరంగల్,జూన్28( :వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 1921 జూన్ 28 న రుక్నాబాయి, సీతారామరావు దంపతులకు పీవీ జన్మించాడు. భారతదేశం జాస్వామ్య దేశంలో ఓ సామాన్యుడు గద్దెనెక్కడం అనేది అంతా ఓ భ్రమ. పేరుకు ప్రజాస్వామ్య దేశమే అయినా, రాచరికాన్ని తలపించేలా పాలన మొత్తం తరతరాలుగా ఏదో ఒక్క కుటుంబం చేతిలోనే ఉంటుందనేది భారతీయులందరికీ తెలిసిన సత్యం. అయితే ఆ ఆనవాయితీని ఛేదిస్తూ, 1991వ సంవత్సరంలో మొట్టమొదటి సారిగా దక్షిణభారత దేశం నుంచి ఒకవ్యక్తి, అందులోనూ తెలుగువాడు అయిన పీవీ నరసింహారావు దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కానీ ఆ సమయం నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ క్షీణించి, పేదరికం పెరిగిపోయి, అత్యంత క్లిష్ట పరిస్థితులు ఉన్నాయి. అంతా శూన్యం, దేశాన్ని ఎలా ముందుకు నడిపించాలో దిక్కుతోచని పరిస్థితి. అలాంటి పరిస్థితుల్లో పదవీ బాధ్యతలు స్వీకరించిన పీవీ తనదైన ఆలోచనలతో, ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి ఒక దశా–దిశా ఇచ్చి తన సత్తా ఎంటో చూపించారు.

దేశ ఆర్థికవ్యవస్థను ఒకగాడిలోకి తీసుకురాగలిగారు. ప్రజల్లోఆర్థిక భద్రత, ఒక నమ్మకం కల్పించడంలో పీవీ ఎంతో కృషి చేశారు. అందుకే ఆర్థిక సంస్కరణల జాతిపితగా పీవీ నరసింహా రావు కీర్తి గడించారు.అంతేకాదు.. ఒక గొప్ప వ్యూహకర్త, అపర చాణక్యుడిగా పేరు పొందారు.మంచి రాజనీతిజ్ఞుడిగా కూడా పేరు, ప్రత్యర్థి పార్టీల నుంచి కూడా గొప్ప ప్రధానమంత్రిగా ప్రశంసలు అందుకున్న ఏకైక వ్యక్తి పీవీ మాత్రమే.

# శ్రీవాణి జూనియర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

జగిత్యాల జూన్ 28(ప్రజా మంటలు) : ఈరోజు విడుదలైన ఇంటర్ ఫలితాలలో శ్రీవాణి జూనియర్కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపిసి విభాగము నందు జి.నేహ, 465/ 470 స్టేట్ 3వర్యాంకు, ఎ. చందన 464/470 స్టేట్ 4వ ర్యాంకు, ఎమ్. సుప్రియ




463/470 స్టేట్ 5వర్యాంకు సాధించినారు. సిఇసి విభాగములో ఎస్. శ్రీజ 480/500, బి. సౌమ్య 479/500, జి.సాత్విక 478/500 మార్కులు సాధించారు. ఈ సందర్భముగా ఉత్తమ మార్కులు సాధించినవిద్యార్థులను భారతీయ నాగరిక విద్యాసమితి అధ్యక్షులు కాసుగంటి సుధాకర్రావు, కళాశాల అధ్యాపక బృందం శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు హైకోర్టులో చుక్కెదురు

**త్వరలోనే పిటిషన్‌పై విచారణ చేపడతామన్న కోర్టు**

హైదరాబాద్,జూన్28: మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఎమ్మెల్యేగా కొప్పుల ఎన్నిక చెల్లదంటూ దాఖలైన పిటిషన్‌ను తిరస్కరించాలని అభ్యర్థించగా.. న్యాయస్థానం తిరస్కరించింది. త్వరలోనే పిటిషన్‌పై విచారణ చేపట్టనుంది. ఎమ్మెల్యేగా తన ఎన్నిక చెల్లదంటూ దాఖలైన పిటిషన్‌ను



తిరస్కరించాలన్న మంత్రి కొప్పుల ఈశ్వర్ అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది. ధర్మపురి నియోజకవర్గం నుంచి 2018లో ఎన్నికల్లో తెరాస నుంచి కొప్పుల ఈశ్వర్.. కాంగ్రెస్ నుంచి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పోటీ చేశారు. ఈవీఎంల వీవీ ప్యాట్ లెక్కించకుండానే కొప్పుల ఈశ్వర్ గెలుపొందినట్లు ప్రకటించారని.. అది ప్రజాప్రాతినిధ్య చట్టానికి విరుద్ధమని 2019లో లక్ష్మణ్ హైకోర్టును ఆశ్రయించారు. కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ పిటిషన్‌ను తిరస్కరించాలని.. న్యాయస్థానాన్ని కొప్పుల ఈశ్వర్ కోరారు. పిటిషన్‌లో సరైన కారణాలు చూపలేదని కొప్పుల ఆరోపించారు. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు... కొప్పుల ఈశ్వర్ పిటిషన్ కొట్టివేసింది. కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ పిటిషన్‌పై త్వరలోనే హైకోర్టు విచారణ చేపట్టనుంది. తాను గత అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు వందల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడిపోయాను అని అప్పటి కలెక్టర్ ప్రకటించారని ధర్మపురి కాంగ్రెస్ అభ్యర్థి అట్లూరి లక్ష్మణ్ అన్నారు. మూడు ఈవీఎంలు కౌంటింగ్ తేడా ఉందని చెప్పినా వినకుండా ప్రకటించారని, తాను రీకౌంటింగ్ చేయాలని కోరానని .. అయినా రీకౌంటింగ్ చెయ్యలేదని గుర్తుచేశారు. తన దగ్గర ఉన్న పూర్తి ఆధారాలను హైకోర్టుకి అందించానని తెలిపారు. రీకౌంటింగ్‌కి కొప్పుల ఈశ్వర్ ఎందుకు ఒప్పుకోవడం లేదన్నారు. హైకోర్ట్ ద్వారా రీకౌంటింగ్‌కి ఆదేశాలు జారీచేస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. కొప్పులకి నిజాయితీ ఉంటే... రికౌంటింగ్‌కి ఒప్పుకోవాలన్నారు.

## ముంబైలో కుప్పకూలిన భవనం

### 17మంది మృత్యువాత

### పెరుగుతున్న మృతుల సంఖ్య

### పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

ముంబై,జూన్28: మహారాష్ట్రలోని కోస్టల్ కొంకణ్ ప్రాంతంలో ఎడతెగని వర్షాలు బెంబేలెత్తిస్తున్నాయి. వర్షాల కారణంగా కుర్లా ఈస్ట్ ఏరియా ప్రాంతంలోని ఓ నాలుగు అంతస్తుల భవనం మంగళవారంనాడు కుప్పకూలింది. శిథిలాల కింద చిక్కుకుని 17 మంది మృత్యువాత పడ్డారు. పలువురు గాయపడ్డారు. సమాచారం



తెలిసిన వెంటనే జాతీయ ప్రకృతి వైపరీత్యాల స్పందన బృందం, బీఎంసీ, ముంబై అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకున్నాయి. సహాయక చర్యలు చేపట్టాయి. ఈ ప్రమాదంలో సుమారు 12 మందిని కాపాడామని, వారిని ఘట్కోపార్‌లోని రాజవాడి ఆసుపత్రికి, సియాన్‌లోని మున్సిపల్ జనరల్ ఆసుపత్రికి తరలించినట్టు బీఎంసీ డిజాస్టర్ మెనేజిమెంట్ యూనిట్ తెలిపింది. వీరిలో తొమ్మిది మందిని డిశ్చార్చ్ చేశారని చెప్పింది. మహారాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి సుభాష్ దేశాయ్, పర్యాటక శాఖ మంత్రి ఆదిత్య థాకరే ప్రమాద స్థలిని సందర్శించి సహాయక కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## 2న హైదరాబాద్‌కు ప్రధాని

మొదటిపేజీ తరువాయి..

పోర్టుకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి నేరుగా రాజ్ భవన్ వెళ్తారు. అనంతరం హెచ్ఐసీసీలో జరిగే కార్యవర్గ సమావేశాల్లో పాల్గొంటారు. మొదటి రోజు కార్యక్రమం పూర్తయిన అనంతరం తిరిగి రాజ్ భవన్ చేరుకోని రాత్రికి అక్కడే బస చేయనున్నారు. జులై 3న హెచ్ఐసీసీలో జరిగే రెండు రోజు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం సాయంత్రం పరేడ్ గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. సభ అనంతరం ఆ రాత్రికి రాజ్ భవన్‌లో బస చేస్తారు. 4న ఉదయం బేగంపేట్ ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో వెళ్లనున్నారు. ప్రధాని రాక నేపథ్యంలో హెచ్ఐసీసీలో జరిగే బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలకు, పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే బహిరంగ సభకు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాని రెండు రోజుల పర్యటన సందర్భంగా 5వేల మందికి పైగా పోలీసు బలగాలతో సెక్యూరిటీ ఉంటుంది. హెచ్ఐసీసీతో పాటు పరేడ్ గ్రౌండ్స్ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ఎస్పీజీ కమాండోలతో పాటు కేంద్ర బలగాలు పహరా కాయనున్నాయి. సైబరాబాద్, హైదరాబాద్ కమిషనరేట్లకు చెందిన ఇద్దరు డీసీపీ స్థాయి అధికారులు, ఎస్పీజీ బలగాలతో కమ్యూనికేట్ చేసుకుంటారు. పీఎంఓతో పాటు ఎస్పీజీ సీనియర్ అధికారులు ఇప్పటికే రాష్ట్ర పోలీస్ అధికారులతో మాట్లాడి.. భద్రతా వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. హెచ్ఐసీసీ, పరేడ్ గ్రౌండ్స్, రాజ్ భవన్ ఏరియాలను 48గంటల ముందు నుంచే ఎస్పీజీ బృందాలు ఆధీనంలోకి తీసుకోనున్నాయి. పీఎం మోడీ మినిట్ టు మినిట్ ప్రోగ్రామ్ షెడ్యూల్ పై పీఎంఓ అధికారులతో హైదరాబాద్ పోలీసులు ఇప్పటికే చర్చించారు. జూలై 2,3న వెదర్ రిపోర్ట్స్ కూడా భద్రతా విభాగానికి వాతావరణ శాఖ అధికారులు అందించారు. ప్రధానితో పాటు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల సీఎంలు కూడా హైదరాబాద్‌కు రానున్నారు. వారి భద్రత కోసం అదనపు బలగాలను సిద్దంగా ఉంచాలని రాష్ట్ర పోలీసులు నిర్ణయించారు. కార్యవర్గ సమావేశాలకు వచ్చే అతిథుల కోసం సిటీలోని టాప్ హోటల్స్‌లో రూమ్స్ బ్లాక్ చేశారు. ఆయా హోటల్స్ చుట్టూ భద్రత ఏర్పాటు చేస్తున్నారు. వీఐపీలు ఉండే హోటల్స్ లో పనిచేస్తున్న వారి ఆధార్‌తో పాటు ఐడీ కార్డులను పరిశీలిస్తున్నారు. వీళ్ళకి స్పెషల్ ఐడీ కార్డులు జారీ చేస్తారు. గతంలో ఏదైనా నేర చరిత్ర ఉందా అనే అంశాలను కూడా పరిశీలిస్తున్నారు. పీఎం మోడీ టూర్ సెక్యూరిటీకి సంబంధించి హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు ఎస్పీజీ బృందాలతో నిరంతరం కో ఆర్డినేట్ చేసుకుంటున్నారు.

## జోర్డాన్‌లో క్లోరిన్ వాయువు లీక్

**ప్రమాదంలో 12మంది మృతి**
**ట్యాంకర్లను షిప్పుల్లో ఎక్కిస్తుండగా ప్రమాదం**

న్యూఢిల్లీ,జూన్28: విషపూరిత వాయువు లీకేజీ ఘటనలో 12 మంది చనిపోయారు. మరో 251 మంది గాయపడ్డారు. ఈ విషాద ఘటన జోర్డాన్‌లో చోటుచేసుకుంది. జోర్డాన్ దక్షిణ ఓడరేవు నగరమైన అకాబాలో క్లోరిన్ గ్యాస్ లీకేజీ అయ్యింది. జిబౌటికి ఎగుమతి చేస్తున్న 25 టన్నుల క్లోరిన్ గ్యాస్‌తో నిండిన ట్యాంకర్లను షిప్పుల్లో ఎక్కించే సమయంలో ప్రమాదం జరిగింది. క్లోరిన్ గ్యాస్ ఉన్న ట్యాంకర్ ప్రమాదవశాత్తు కిందిపడిపోవడంలో భారీ పేలుడు సంభవించింది. పసుపు రంగు క్లోరిన్ విష వాయువు ఆ ప్రాంతం లో విస్తరించింది. ఈ ప్రమాదంలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 251 మంది గాయపడ్డారని ప్రభుత్వ ప్రతినిధి ÷సైల్ అల్ షాబౌల్ వెల్లడించారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారందరినీ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నట్టు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 199 మంది చికిత్స పొందుతున్నారని చెప్పారు. ఇదిలా ఉండగా.. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. విష వాయువు వ్యాప్తి చెందిన నేపథ్యంలో ఓడరేవుకు ఉత్తరాన 16 కిలోమీటర్ల దూరంలో ఉన్న అకాబా నగర ప్రజలు మాస్కులు ధరించి ఇళ్లలోనే ఉండాలని అధికారులు సూచించారు. కిటికీలు, తలుపులు మూసివేసుకోవాలని హెచ్చరించారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## ఫలితాల్లో మళ్లీ.. అమ్మాయిలదే హవా




మొదటిపేజీ తరువాయి..

హాజరయ్యారు. మే 6వ తేదీన మొదలైన ఇంటర్మీడియట్ పరీక్షలు మే 24న ముగిసిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌తో కలిపి మొత్తం 9,07,393 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. విద్యార్థులు ఇంటర్ ఫలితాలను ప్రభుత్వ వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచింది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో 62శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొదటి సంవత్సరంలో 4,64,892 మంది విద్యార్థులు హాజరవగా.. ఇందులో 2,94,378 మంది పాసవగా.. 63.32శాతం ఉత్తీర్ణత నమోదైంది. జనరల్‌లో 4,14,380 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా.. 2,68,763 మంది పాసవగా.. 64శాతం ఉత్తీర్ణత సాధించారు. 72.33శాతం, బాలుర 54.25శాతం ఉత్తీర్ణత నమోదైంది. ద్వితీయ సంవత్సరంలో మొత్తం 4,42,895 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 2,97,458 మంది ఉత్తీర్ణత సాధించారు. 67.16 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 75.33శాతం, బాలురు 59.21 శాతం పాసయ్యారు.




వొకేషనల్‌లో 50,512 మంది పరీక్షలు రాయగా.. 25,615 మంది ఉత్తీర్ణత సాధించగా.. 54.25శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు

ఇంటర్మీడియట్ ఫలితాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విడుదల చేశాక మాట్లాడుతూ.. కరోనా వల్ల గడిచిచిన రెండేళ్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. విద్యార్థులకు నష్టం జరగకుండా ఆన్‌లైన్‌లో బోధన చేశాం. గతేడాది 70 శాతం సిలబస్‌తోనే పరీక్షలు నిర్వహించామని చెప్పారు. విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించేందుకు కౌన్సెలింగ్‌లు కూడా నిర్వహించామని పేర్కొన్నారు. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆగస్టు 1 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తాం. ఈ నెల 30 నుంచి పరీక్ష ఫీజు స్వీకరిస్తాం. రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కూడా అవకాశం కల్పించామని మంత్రి తెలిపారు. ఆగస్టు చివరి నాటికి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలను విడుదల చేస్తామని సబితా ఇంద్రారెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో బోర్డు కార్యదర్శి జలీల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన ప్రభుత్వం.. పదో తరగతి ఫలితాలకు ముహూర్తం ఖరారు చేసింది. ఈ నెల 30న ఫలితాలు వెల్లడించేందుకు నిశ్చయించింది. రాష్ట్రంలో పదో తరగతి ఫలితాలు ఈనెల 30న విడుదల కానున్నాయి. గురువారం ఉదయం 11గంటలకు హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో పదో తరగతి ఫలితాలను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విడుదల చేయనున్నారు. మే 23 నుంచి ఈనెల 1 వరకు రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా 11,401 పాఠశాలలకు చెందిన 5,9,275 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఫలితాలను వెంటనే వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తెస్తారు.

జూన్ 12న నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. జులై 1వ తేదీన టెట్ ఫలితాలను విడుదల చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో విద్యాశాఖ పనితీరుపై సబితా ఇంద్రారెడ్డి తన కార్యాలయంలో ఇవాళ సమీక్ష నిర్వహించారు. టెట్ ఫలితాల వెల్లడిలో జాప్యానికి ఆస్కారం లేకుండా జులై 1న విడుదల చేయాలని ఆమె ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, విద్యాశాఖ సంచాలకులు దేవసేన, ఎస్ఈఆర్‌టీ డైరెక్టర్ రాధారెడ్డి, ప్రభుత్వ పరీక్షల సంచాలకులు కృష్ణారావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పీవీకి తక్షణమే భారతరత్న ప్రకటించాలి

మొదటిపేజీ తరువాయి..

ఖ్యాతిని చాటి చెప్పిన పీవీని గౌరవించకపోవడం విచారకరమన్నారు. పీవీ శతజయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఏడాది పొడవునా వేడుకలు నిర్వహించి గౌరవించిందని తెలిపారు. మన మధ్య భౌతికంగా లేకపోయిన మన గుండెల్లో చిరస్థాయిగా నిలిచే గొప్ప వ్యక్తి పీవీ నర్సింహా రావు అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కొనియాడారు. ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధిలోకి తీసుకొచ్చిన దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. పీవీ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని లకారం సర్కిల్‌లో పీవీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ..బహుముఖ ప్రజ్ఞశాలి, సంస్కరణశీలి పీవీని కేంద్రం విస్మరించడం బాధాకరమన్నారు. పీవీ ముందు చూపుతో తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలతో దేశం ఆర్థికంగా బలోపేతమైందన్నారు. కేంద్రం పట్టించుకోకపోయినా తెలంగాణ ప్రభుత్వం ఆయన శతజయంతి సందర్భంగా ఏడాది పొడవునా వేడుకలు నిర్వహించిందని గుర్తు చేశారు. ప్రధానిగా పీవీ ప్రవేశపెట్టిన సంస్కరణలతో దేశం ఆర్థికంగానే కాకుండా, అణుశక్తి, విదేశాంగ విధానం, అంతర్గత భద్రత వంటి రంగాల్లో గుణాత్మక అభివృద్ధి సాధించిందని అన్నారు. సకల జనుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యాచరణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ నాయకత్వ దార్శనికత దేశానికి దిక్సూచిగా నిలుస్తుందనే విషయాన్ని పీవీ నిరూపించారని తెలిపారు. తెలంగాణ బిడ్డగా పీవీ అందించిన స్పూర్తితో ముందుకు సాగుతామని తెలిపారు.పీవీ నరసింహారావు 101వ జయంతి సందర్భంగా శాసనసభ లాబీ హాల్‌లో స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మండలి విప్ యంయస్ ప్రభాకర్ రావు, అసెంబ్లీ సెక్రెటరీ డా.వి.నరసింహాచార్యులు పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం మాట్లాడుతూ దేశానికి ప్రధాని అయిన పీవీ తెలంగాణ బిడ్డని కొనియాడారు. ఈ రోజు దేశం ఆర్థిక సమస్యలను తట్టుకుని నిలబడుతుందంటే దానికి కారణం పివీ తెచ్చిన ఆర్థిక సంస్కరణలే కారణమన్నారు. భూ సంస్కరణలను కూడా అమలు చేసింది



ఆయనేనన్నారు. పీవీ చూపించిన బాటలో మనమందరం పయనించాలని పోచారం శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే 130 కోట్ల మంది ప్రజలు గౌరవించే వ్యక్తి పీవీ అన్నారు. 14 భాషలు తెలిసిన బహు భాషా కోవిదుడని కొనియాడారు. మనమందరం ఆయనను గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందని, వారి ఆశయాలకు అనుగుణంగా నడవాల్సిన అవసరం ఉందన్నారు.

పీవీ నరసింహారావు 101వ జయంతిని పురస్కరించుకొని పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని పీవీ ఘట్ లో బీజేపీ నేతలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి, బీజేపీ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి పీవీకి నివాళ్లు అర్పించారు. అనంతరం మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి మీడియాతో మాట్లాడారు. దేశంలో పీవీ నర్సింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని ఆయన కొనియాడారు. పీవీకి బీజేపీ ప్రభుత్వం సమున్నత స్థానం ఇస్తుందని చెప్పారు. ఆయన చరిత్రను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. చరిత్ర ఉన్నంత వరకు పీవీని గుర్తుంచుకోవాలన్నారు వివేక్ వెంకటస్వామి.

## విశ్వాసపరీక్షకు నేను సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించింది. రేపు కూడా మహారాష్ట్ర కేబినెట్ సమావేశం కొనసాగుతుందని మంత్రి సుభాష్ దేశాయ్ ప్రకటించారు. మహారాష్ట్రలో రాజకీయ సంక్షోభం నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ పావులు కదుపుతోంది. పరిస్తితులకు అనుగుణంగా వ్యవహరిస్తోంది. పార్టీ చీఫ్ జేపీ నడ్డా తో మాజీ ముఖ్యమంత్రి, ఆ పార్టీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలను నడ్డాకు ఫడ్నవీస్ వివరించినట్లు తెలుస్తోంది. ఇటీవల ఫడ్నవీస్ బీజేపీ అగ్ర నాయకత్వంతో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. శివసేన తిరుగుబాటు నేత ఏక్‌నాథ్ షిండే వర్గం ఎమ్మెల్యేలు అస్సాంలోని గువాహటిలో ఓ హోటల్‌లో బస చేశారు. ఈ వర్గంలో సుమారు 50 మంది ఎమ్మెల్యేలు ఉన్నట్లు తెలుస్తోంది.



షిండేకు ఉప ముఖ్యమంత్రి పదవి, ఆ వర్గంలోని 10 మంది ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇచ్చేందుకు బీజేపీ సిద్ధంగా ఉన్నట్లు జాతీయ మీడియా కథనాలనుబట్టి తెలుస్తోంది. అయితే శివసేనలో తిరుగుబాటు వెనుక తమ ప్రమేయం లేదని బీజేపీ నేతలు చెప్తున్నారు. కానీ శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని మహా వికాస్ అగాడీ ప్రభుత్వం కూలిపోయిన తర్వాత దేవేంద్ర ఫడ్నవీస్ కీలక పాత్ర పోషించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. శివసేన తిరుగుబాటు వర్గం మద్దతుతో ఆయన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు పావులు కదుపుతున్నట్లు సంకేతాలు వస్తున్నాయి.

బీజేపీ సీనియర్ నేత సుధీర్ ముంగంటివార్ మంగళవారం నాగపూర్ విమానాశ్రయంలో విలేకర్లతో మాట్లాడుతూ, తగిన ఎమ్మెల్యేల బలం లేదని ఉద్ధవ్ ప్రభుత్వం ప్రకటించే వరకు తాము వేచి చూస్తామన్నారు. రాజకీయ పరిస్థితులపై చర్చించేందుకు త్వరలో తమ పార్టీ ఓ కోర్ టీమ్‌ను ఏర్పాటు చేస్తుందని చెప్పారు. క్‌నాథ్ సిండే నేతృత్వంలోని తిరుగుబాటు వర్గంలో ఉన్న 16 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేందుకు శాసనసభ ఉప సభాపతి జారీ చేసిన నోటీసులను సుప్రీంకోర్టు సోమవారం అడ్డుకుంది. ఈ నోటీసులపై తదుపరి చర్యలను జూలై 11 వరకు నిలిపేసింది. శాసన సభలో బల పరీక్ష నిర్వహించకుండా ఆదేశించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినప్పటికీ, అటువంటి తాత్కాలిక ఆదేశాలు ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. హారాష్ట్రలో 288 శాసన సభ స్థానాలు ఉన్నాయి. శివసేన, ఎన్‌సీపీ, కాంగ్రెస్ కలిసి మహా వికాస్ అగాడీ కూటమిగా ఏర్పడి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ప్రభుత్వానికి 169 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉండేది. అయితే ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో శివసేనలో తిరుగుబాటు రావడంతో దాదాపు 50 మంది ఎమ్మెల్యేలు ప్రత్యేక వర్గంగా ఏర్పడ్డారు. ప్రతిపక్షంలోని బీజేపీకి 106 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.




## ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల విద్యార్థుల హవా

**జనగామ జూన్ 28 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పెంబర్తి గ్రామంలోని మహాత్మ జ్యోతిబా ఫూలే గురుకుల జూనియర్ కళాశాల ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే 85% ఉత్తర్వత సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ అనిత ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులు ఎంపిసి లో బి. నిష 457/470, బైపిసి లో జె. శ్రావ్య 434/440, సిఈసిద లో ఈ. శ్రీజ 477/500 లను అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ మరిన్ని విజయాలు సాధిస్తామని కోరారు.

## తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం సవితి తల్లి ప్రేమ : మేయర్ సునీల్ రావు

**కరీంనగర్ జూన్ 28 (ప్రజామంటలు):** టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలతో కలిసి నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మేయర్ మాట్లాడారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి, వ్యవసాయానికి, రైతుల అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తుందని కరీంనగర్ నగర



మేయర్ వై. సునీల్ రావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం 15 లక్షల రేషన్ కార్డులను తొలగించిందని బిజెపి స్టేట్ చీఫ్ ఎంపీ బండి సంజయ్ మోసపూరిత వ్యాఖ్యలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కుట్ర చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో గుర్తించిన రేషన్ కార్డులు అందిస్తున్న సబ్సిడీ, రైతుబంధు విషయంలో తెలంగాణ ప్రభుత్వం అంతకు నాలుగు రెట్లు ఎక్కువగా అందిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తూ తెలంగాణ అభివృద్ధికి అడ్డు పడుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా దుయ్యబట్టారు.

## ఇంటర్ ఫస్టియర్ లో స్టేట్ థర్డ్ ర్యాంకు 465/470 సాధించిన జనగామ విద్యార్థిని 'చుంచు సిరి'



జనగామ జూన్ 28 (ప్రజామంటలు): ఇంటర్ ఫస్టియర్ స్టేట్ థర్డ్ ర్యాంకు జనగామ జిల్లా అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన విద్యార్థిని చుంచు సిరి సాధించారు. హన్మకొండ వడ్డేపల్లి లోని ఎస్.ఆర్. గర్ల్స్ జూనియర్ కాలేజీ, గర్ల్స్ హాస్టల్‌లో చదువుతున్న చుంచు సిరి ఎంపీసీలో 470 కి 465 మార్కులు వచ్చాయి. ఇంటర్ ఫస్టియర్ స్టేట్ థర్డ్ ర్యాంకు రావడం పట్ల తండ్రి సంతోష్ హర్షం వ్యక్తం చేసి కుమార్తె ను అభినందించారు.



జనగామ జిల్లా కేంద్రంలో స్థానిక సంతోషిమాత దేవాలయంలో బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు గుజ్జుల నారాయణ ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభ విజయవంతం కోసం సమావేశం. పాల్గొన్న బిజెపి సీనియర్ ఓబీసీ నాయకులు కీర్తి నర్సయ్ ఓబిసి పట్టణ అధ్యక్షులు అశోక్, యువ మోర్చా నాయకులు కార్తీక్, బిజెపి నాయకులు రాజేష్.

## 'చిందు కళాకారుడు, గడ్డం వెంకటాద్రి' కుటుంబాన్ని ఆదుకోవాలి

**జనగామ జూన్ 28 (ప్రజామంటలు):** మహబూబాద్ జిల్లా జయ్యారం గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం వెంకటాద్రి హఠాన్మరణం కళారంగానికి



తీరని లోటని కళారత్న అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య, చిందు యక్షగాన సోమేశ్వర జానపద కళాకారుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు గడ్డం సోమరాజు పేర్కొన్నారు. మంచి కళాకారుడు, స్త్రీ పాత్రలు వేయడంలో దిట్ట, కుటంబ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని, వెంకటాద్రి కుటుంబానికి ప్రభుత్వం ఆర్దిక సహాయం అందించి అదుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా మరియు జనగామ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటయ్య, సినీ నటులు జబర్దస్త్ రాజమౌళి సంతాపం ప్రకటించారు.



జగిత్యాల పట్టణ ఎన్.ఎస్.వి. జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో జూనియర్ బైపిసి మొదటి సంవత్సరంలో మొదటి ర్యాంక్, పలు రాష్ట్ర ర్యాంకులు సాధించిన సందర్భంగా విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

# రైతులకు ఇచ్చే పాల ధర పెంచాలి

**జనగామ జూన్ 28 (ప్రజామంటలు):** రైతులకు ఇచ్చే పాల ధర పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఇన్‌సెంటివ్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం విజయ డైరీ అసిస్టెంట్ మేనేజర్ కు అందజేశారు. ఈ సందర్భంగా



తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ.... రైతులకు ఇచ్చే పాల ధర లీటరుకు 5 శాతం వెన్న ఉంటే బర్రె పాలకు రూ.60 లు, 3 శాతం వెన్న ఉన్న ఆవు పాలకు రూ.50 లకు పెంచాలని, గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో సబ్సిడీ డబ్బులను పెండింగ్‌లో ఉన్న రూ.4ల ప్రోత్సాహాన్ని వెంటనే వడ్డీతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ విజయ డైయిరీ పాల సేకరణతో పాటుగా పలు ప్రైవేట్ సంస్థలు అతి తక్కువ రేట్లకు పాలు సేకరించి పాల రైతులకు నష్టం కలిగిస్తున్నాయని అన్నారు. గేదె పాలకు 10 శాతం వెన్న ఉంటే 1 లీటర్‌కు రూ. 80 లు ఉండాలి. ఆవుపాలకు 5.0 శాతం వెన్న ఉంటే రూ.60 లీటర్‌కు ధర చెల్లించాలని ఈ ధరలు రైతులకు లభించడం లేదని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం లీటరుకు రూ.4లు సబ్సిడీ ప్రకటించిందని, ప్రభుత్వ సంస్థలు చెల్లించిన ధరల కంటే ప్రైవేట్ డైరీలు రెండు రూపాయలు ఎక్కువగా చూపించి పాడిరైతులను ఎస్ ఎన్ ఏఫ్ పేరుతో కటింగ్ లు చేస్తూ మోసం చేస్తున్నారనీ అన్నారు. పాల సేకరణలో అనేక మోసాలు జరుగుతున్నాయనీబ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు స్వప్న, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం సిద్దంకి మాజీ అధ్యక్షులు గురజాల లక్ష్మీ నరసింహ రెడ్డి, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తేజావత్ గణేష్ నాయక్ పాల్గొన్నారు.

## హుస్నాబాద్ ప్రాంతమంతా గోదావరి జలాలతో సస్యశ్యామలం

### ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

**హుస్నాబాద్ జూన్ 28 (ప్రజామంటలు):** బహుముఖ ప్రజ్ఞాశాలి, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పీవీ నరసింహ



రావు 101 జయంతి సందర్భంగా పివి స్వగ్రామం వంగర గ్రామంలో జయంతి వేడుకలకు హాజరైన హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్. ఈ సందర్భంగా గౌరవ ఎంఎల్ఏ మాట్లాడుతూ....స్వర్గీయ పివి నరసింహ రావు బహుముఖ ప్రజ్ఞాశాలి. స్వతంత్ర్య సమరయోధుడుగా, రాజకీయ నాయకుడుగా, జర్నలిస్టుగా, బహుభాషా కోవి దుడుగా, రచయితగా సేవలందించారు. ఆర్థిక సంస్కరణలు దేశ గతిని మార్చేశాయి అని కొనియాడారు.విద్యారంగంలో కూడా కృషి చేసిన గొప్ప వ్యక్తి దేశ గతిని మార్చిన గొప్పవారు అని తెలియజేశారు. స్వర్గీయ పివి నరసింహారావు 1993 సంవత్సరం లోనే ఈ ప్రాంతానికి గోదావరి నీళ్లు రావాలని వరద కాలువ నిర్మాణానికి నిజామాబాద్ శంకుస్థాపన రాయి వేసి గోదావరి నీళ్ళు వంగర కు రావాలని కోరుకున్నారు. కానీ 1993 నుండి ఎవరు పట్టించుకోలేదు తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన తరువాత నేను ఎంఎల్ఏ గా గెలిచిన తరువాత 2014 సంవత్సరం లో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ కలిసి గౌరవెల్లి ప్రాజెక్టు గురించి మాట్లాడితే ముఖ్యమంత్రి కేసీఆర్ రీ డిజైన్ చేసి ఒక లక్ష ఆరు వేయిల ఎకరాలకు నీరు అందించాలని 1.41 టిఎంసి నుండి 8.23 టిఎంసి పెంచడం జరిగింది. అయితే గౌరవెల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నందున ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు నీరు అందించేందుకు భూ నిర్వాసితులు సహకరించాలని హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ కోరారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గ రైతులకు ప్రతి ఎకరాకు పవిత్రమైన గోదావరి నీళ్లను తీసుకురావాలన్న కళ త్వరలో నెరవేరుతుంది. కానీ ప్రతిపక్షాల కుట్రపూరితమైన చర్యలతో హుస్నాబాద్ రైతులకు నీళ్లు అందించకుండా ప్రాజెక్టు పనులు చేయకుండా అడుగడుగున అడ్డుకుంటున్నరు అని తెలిపారు. ఆర్%ఽ%ఆర్ ప్యాకేజీ కింద 98 శాతం భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించడం జరిగింది కేవలం 84 ఎకరాల భూమి సేకరణ మిగిలింది కానీ కాంగ్రెస్, బిజెపి మరియు ఇతర నాయకులు రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఈ ప్రాజెక్టు పనులను అడ్డుకుంటారు ట్రయల్ రన్ చేసి కాలువ ద్వారా మాత్రమే నీటిని సరఫరా చేస్తామని అంటే దీనిని ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు తమ రాజకీయ ఉనికి కోసం రైతులను తప్పు దోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు అని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ నిర్మాణములో భాగంగా పాత ముంపు ప్రాంతం (1.42 టిఎంసి ) క్రింద 1814.33ట ఎకరాల భూమి భూసేకరణ కొరకు రూ.38.11 కోట్ల రూపాయలు 2011 సంత్సరం లోనే చెల్లించినారు. మరియు కొత్తది ముంపు ప్రాంతం( 8.23 టిఎంసి) కొరకు 2055.17 ఎకరాల భూమి భూసేకరణ కోరకు అవసరం కాగా ఇందులో 1971.10 ఎకరాల భూమి కి రూ.159.96 కోట్ల రూపాయల పరిహారము చెల్లించి, 2017 నుంచి ఎకరాకు 6.95 లక్షల నష్టపరిహారం తో భూసేకరణ జరిగింది. మిగిలిన 84.07 ఎకరాల భూమికి ప్రభుత్వము నుండి నష్టపరిహారం డబ్బులు మంజూరు అయినప్పటికీ ఇట్టి భూమికి సంబంధించిన రైతులు పరిహారము తీసుకొనుటకు ముందుకు రావడం లేదు. రాష్ట్రం లో ఎక్కడా లేని విధంగా ఎకరాకు 15 లక్షల పరిహారం ను పెంచిన కూడ రైతులు ముందుకు రావటం లేదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, జెడ్ పి టి సి వంగ రవి, ఎంపీపీ జక్కుల అనిత, పివి మదన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అపోలో ఒకేషనల్ కళాశాల టాపర్స్‌ను సత్కరించిన ఎమ్మెల్యే

**హుస్నాబాద్ జూన్ 28 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక శ్రీ అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ఫలితాలు మంగళవారం ప్రకటించగా నర్సింగ్ కోర్సులో బి.అంజలి 468/500, ఎలక్ట్రిషన్ కోర్సులో జె. శిరీష 457/500 ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు లో పి.శ్రావణి 402/500 మార్కులు సాధించారు. ఈ



ఇంటర్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరం లో వెటర్నరీ కోర్సులో ఎం.సరస్వతి 945/1000, జే. జోష్నా 930/1000, ఎలక్ట్రీషియన్ కోర్స్ లో డి. శ్రీకాంత్ 912/1000, ఎల్. శ్రీనివాస్ 876/1000 నర్సింగ్ కోర్సు లో జి.వనిత 900/1000, సిహెచ్. అలేఖ్య 895/1000, అగ్రికల్చర్ కోర్సులో వి.విశాల్ 883/1000, ల్యాబ్ టెక్నీషియన్ లో ఏ. భవాని 863/1000, ఈ. అఖిల 855/1000 మరియు మొదటి సంవత్సర ఫలితాలలో వెటర్నరీ కోర్సులో ఆర్. నవనీత 476/500, బి. సాయి కృష్ణ 471/500, అగ్రికల్చర్ కోర్సులో ఎన్.సునీత 474/500 సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే వోడితెల సతీష్ కుమార్ పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న కాలంలో విద్యార్థులు వృత్తి విద్య ఎంచుకోవడం సంతోషమని నచ్చిన విద్య ను ఎంచుకొని అందులో రాణించి జీవితంలో త్వరగా స్థిరపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గణేష్ వేముల, అధ్యాపక బృందం మమత, ప్రవీణ్, అనిత, సుజాత, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీసీ లో 987/1000 పెద్ది ప్రవళిక గొల్లపల్లి ఆదర్శ కళాశాల విద్యార్థుల జయకేతనం

**గొల్లపల్లి జూన్ 28 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలో మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో గొల్లపల్లి మండల ఆదర్శ కళాశాల విద్యార్థులు అధిక ఉత్తీర్ణత అత్యధిక మార్కులతో జయకేతనం ఎగరవేశారు. కళాశాల ఎంపీసీ విద్యార్థిని 987/1000 మార్కులు




సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకును కైవసం చేసుకుంది. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 75%, ద్వితీయ సంవత్సరంలో 93 శాతం ఉత్తీర్ణత సాధించారు. అత్యధిక మార్కులు సాధించి ఆదర్శ కళాశాలకు వన్నెతెచ్చిన విద్యార్థులను పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ ఈరవెని రాజ్ కుమార్ అభినందించారు. మంచి ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కొనియాడారు. కళాశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రతి విద్యార్థి పై శ్రద్ధ చూపడం వల్లనే ఉన్నత మార్కులు సాధించడం జరిగిందని తెలియజేశారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేని రాజకుమార్, ఎంపీపీ నక్క శంకరయ్య, వైస్ ప్రిన్సిపల్ నగేష్, అధ్యాపక బృందాన్ని, పాఠశాల సిబ్బందిని అభినందించారు. ప్రథమ సంవత్సర విద్యార్థుల మార్కుల వివరాలు ఇలా ఉన్నాయి. ఎంపీసీ విభాగంలో కళ్యాణి ( 462) అల్లే మేఘన (460), బైపీసీ లో సాహిత్య (431), ప్రణయ (430), సీఈసీలో బొమ్మన హారిక(467), మేఘన (460), ద్వితీయ సంవత్సరం లో ఎంపీసీ విభాగంలో పెద్ది ప్రవళిక (987), కోట నీరజ (964), బైపిసి లో భీమా మమత ( 889), హేమలత (884), సీఈసీలో రంగు వినయ్ (880), రాజ్ కుమార్ (799), ఎంఈసి లో పావని (723), మల్లీశ్వరి (722). విద్యార్థులకు శుభాకాంక్షలు.



## విలేకరిని పరామర్శించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్

**హుస్నాబాద్ జూన్ 28 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలో మల్లె చెట్టు చౌరస్తా కు చెందిన జన జాగృతి రిపోర్టర్ ఠాకూర్ నర్సింగ్ మాతృమూర్తి రుక్మిణీ బాయి ఆకస్మికంగా మరణించారన్న విషయం తెలుసుకున్న హుస్నాబాద్ శాసనసభ్యులు సతీష్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే మాతృమూర్తి మరణం తీరనిలోటని ధైర్యంగా ఉండాలని వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని వీరి కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. వీరి వెంట మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, తెరాస పట్టణ అధ్యక్షుడు అన్వర్ సాహెబ్, తెరాస సీనియర్ నాయకులు చిట్టి గోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెలమ సంక్షేమ భవన నిర్మాణ భూమి పూజ

**జగిత్యాల జూన్ 28 (ప్రజామంటలు):** జగిత్యాల అర్బన్ మండల హస్నాబాద్ గ్రామంలో పల్లె ప్రకృతివనం, వైకుంఠ ధామం, కంపోస్ట్ షెడ్డులను ప్రారంభించి, సీడీపీ మరియు జిల్లా పరిషత్ నిధులతో వెలమ సంక్షేమ సంఘం నిర్మాణానికి



భూమి పూజ చేసి అనంతరం గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేష్, సర్పంచ్ లక్ష్మణ్ రావు, ఎంపీటీసీ మల్లారెడ్డి, ఉప సర్పంచ్ రజిత, పద్మ నాయక అధ్యక్షులు వెంకటేశ్వర రావు, మాజీ అధ్యక్షులు పురుషోత్తం రావు, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, హస్నాబాద్ గ్రామ పద్మనాయక అధ్యక్షులు మల్హాల్ రావు, సభ్యులు పార్టీ గ్రామ శాక అధ్యక్షులు వెంకటేష్, పద్మనాయక కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి 2వ ర్యాంక్ సాధించిన విద్యార్థిని 'నూనావత్ మణిమాల'

### ప్రజా ప్రతినిధుల అభినందనలు

**మల్లాపూర్ జూన్ 28 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామానికి చెందిన నూనావత్ మణిమాల ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంకు లో నిలవడంతో విద్యార్థినికి, విద్యార్థిని తల్లిదండ్రులు



నూనావత్ రాజు హారికలకు గ్రామ సర్పంచ్ భుక్య గోవింద్ నాయక్, యం.పి.టీ.సి. ఏనుగు రాంరెడ్డి, ప్రజాప్రతినిధులు శుభాభినందనలు తెలియజేశారు.

మన గ్రామంలో చిన్నారి విద్యార్థులు ఏకాగ్రతతో అత్యధిక మార్కులతో సాధించి గ్రామ పేరు ప్రతిష్టలు పెంచాలని, మణిమాల సిరిపూర్ పేరును రాష్ట్ర స్థాయిలో నిలపడం గ్రామానికే గర్వకారణమని, భవిష్యత్తులో మంచి డాక్టర్ పట్టా సాధించి ప్రజలకు వైద్య సేవలందించే స్థాయికి చేరుకుని మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభిలషించారు.

## మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పీవీ జయంతి

**మెట్‌పల్లి జూన్ 28 (ప్రజామంటలు):** మెటుపల్లి స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని, బహుముఖ ప్రజ్ఞాశాలి స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతిని వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ దేశంలో భూ సంస్కరణలకు ఆద్యుడని, గొప్ప ఆర్థికవేత్త అని వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్



అధ్యక్షుడు జెట్టి లింగం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, కంభ సురేష్, సీనియర్ నాయకులు రాజాగౌడ్, ముఖీమ్, పదాల నర్సయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు కోటగిరి చైతన్య, తాళ్లపల్లి నాగరాజు, రామకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్ సేవలు అమూల్యమైనవి

### - ఘనంగా సన్మానించిన ముదిరాజ్ నేతలు



**సికింద్రాబాద్ జూన్ 28 (ప్రజామంటలు):** గత 35 ఏండ్లుగా ముదిరాజ్ సంఘం ద్వారా ముదిరాజ్ సోదరులకు ఎన్నో సేవలందించిన జాతీయ ముదిరాజ్ సంఘ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు సేవలు అమూల్యమైనవని రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సమితి ప్రెసిడెంట్ అల్లాదుర్గం సురేశ్ అన్నారు. నాంపల్లి లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ వనిత మహా విద్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వెంకటేశ్వర్లు అభినందన సభ జరిగింది. ఈసందర్భంగా ముదిరాజ్ నేతలు వెంకటేశ్వర్లును శాలువాతో సత్కరించారు. తనపై ఎంతో అభిమానంతో సత్కరించిన ముదిరాజ్ నేతలకు ఈసందర్భంగా వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. దీంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్‌లు అంతా ఒక త్రాటిపై ఉండి ప్రజా విద్రోహులకు, అవినీతి నాయకులకు తగిన బుద్ది చెప్పాలని కోరారు. రాష్ట్రంలో జనాభా పరంగా అధిక సంఖ్యలో ఉన్న ముదిరాజ్లు ఆర్థికంగా,రాజకీయంగా బాగా వెనకబడి ఉన్నారని, ఎన్నికల్లో తగిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సమితి ప్రెసిడెంట్ అల్లాదుర్గం సురేశ్, ప్రధాన కార్యదర్శి శివ ముదిరాజ్,మహిళా విభాగం అధ్యక్షురాలు రమాదేవి, నాయకులు విజయలక్ష్మీ, నెల్లి వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పివి జయంతి వేడుకలు

**జగిత్యాల జూన్ 28 (ప్రజామంటలు):** భారత మాజీ ప్రధాని, తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహా రావు 101వ జయంతి సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. అనంతరం మాట్లాడుతూ.... పరిపాలన దర్శకుడు, బహు భాషా కోవిదుడు, భారతదేశ ఆర్థిక సంస్కరణలు తీసుకు వచ్చిన గొప్ప వ్యక్తి, వారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో పీవీ నరసింహారావు కు దక్కాల్సిన గౌరవం దక్కలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాలు ముఖ్యమంత్రి ప్రభుత్వ పక్షాన నిర్వహించారని అన్నారు.నేడు వారి కుమార్తె వాణి దేవి కి ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ సిఎస్ డైరెక్టర్ దావ సురేష్, కౌన్సిలర్ సత్యనారాయణ, టీఆరెఎస్ నాయకులు అచ్యుత్ రావు, లక్ష్మి నారాయణ, పట్టణం ఎస్సీ కమిటీ మెంబర్ పవన్, డా. దశరథ్ నాయక్, గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 1 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీ, వాడకం నిషేధం

**జనగామ జూన్ 28 (ప్రజామంటలు):** 1 జూలై 2022 నుంచి కేంద్ర ప్రభుత్వం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను తయారీ, వాడకాన్ని నిషేధించిందని జనగామ జిల్లా కలెక్టర్ సి. హెచ్. శివలింగయ్య తెలిపారు. మంగళవారం జిల్లా కలక్టరేట్ లో జరిగిన జిల్లా స్థాయి జీవవ్యర్థాల నిర్వహణ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆసుపత్రులు, వెటర్నరీ ఆస్పత్రులు, ప్రైవేట్ ఆస్పత్రులు జీవ వ్యర్థాల నిర్వహణ నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకొని జీవ వ్యర్థాలను నిర్వహించాలని ఆదేశించారు. 1 జూలై 2022 నుంచి కేంద్ర ప్రభుత్వం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను తయారీ మరియు వాడకం




నిషేధించిందని దాని పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రజల అవగాహన కోసం రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఈఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, జిల్లా వైద్యాధికారి, జిల్లా పశువైద్యాధికారి, జనగామ మున్సిపల్ కమిషనర్ రవీందర్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు, జనగామ జిల్లా తానా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వేసితిరి - మోరి మరిచితిరి

**హుజురాబాద్ జూన్ 28 (ప్రజామంటలు):** హుజురాబాద్ లోని సైదాపూర్ రోడ్డు ప్రాంత డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారినది. ముక్కపల్లి, ఇందిరానగర్ తదితర ప్రాంతాల డ్రైనేజీ నీరు ఈ మోరీ గుండానే పోవుచున్నాయి. మరియు ఇంకో వైపు ఉన్న ఇండ్లలోని డ్రైనేజీ నీరు ఈ మోరీ ద్వారానే వెల్తున్నాయి. ఇంత పెద్ద మోరి ఈ రోజు మురికి కూపంగా మారి, వంపులో ఉన్న ప్రదేశంలో మురికి నీరు చేరి దుర్గంధము వేయుచున్నది. అక్కడ నివసిస్తున్న ప్రజలకు అనారోగ్య కారకమౌతున్నది. దీనంతటికీ మూలకారణం వాటర్ ట్యాంక్ వెల్లు దారిలోని డ్రైనేజీ పైపు అతి పురాతమైనది మరియు చాలా చిన్నదిగా ఉండటమే. ఈ మొత్తం డ్రైనేజీ నీరు ఆ చిన్న పైపు ద్వారా వెల్లలేక ఎక్కడికక్కడ నిలిచిపోయి వంపు ప్రాంతాలలో చేరి మురికి కుంటలుగా మారుచున్నవి. కోట్లు ఖర్చు పెట్టి



రోడ్డు వేసినారు కాని డ్రైనేజీ నిర్మాణము మరిచినారు. కనీసం వందలు ఖర్చు పెట్టి ఒక పెద్ద పైపు వేసి వాటర్ ట్యాంక్ వెళ్ళే దారిలోని మోరిని సరిచేయడం లేదని ఆ ప్రాంత వాసులు తెలియచేస్తున్నారు. హుజురాబాద్ నగర పంచాయితిలో ఈ సమస్యపై ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## బుగ్గారం జిపిలో విచారణ జరిపిన డిఎల్ పీవో కనకదుర్గ

- జిపి రికార్డులు స్వాధీనం
- బోర్, బావి బిల్లులపై క్షేత్రస్థాయిలో పరిశీలన - ప్రజాభిప్రాయం సేకరణ
- సాక్ష్యం చెప్పిన ప్రజలపై కన్నెర్ర జేసిన పాలకులు
- వాగ్వాదానికి దిగిన సర్పంచ్ భర్త, వార్డు సభ్యుడు, సర్పంచ్ సమీప బంధువు

**బుగ్గారం/జగిత్యాల జిల్లా:** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని బుగ్గారం గ్రామపంచాయతీ లో నిధుల దుర్వినియోగం, ఇతర అక్రమాలపై జగిత్యాల డిఎల్ పీవో కనకదుర్గ మంగళవారం విచారణ చేపట్టారు. గ్రామాభివృద్ధి కమిటీ నేతృత్వంలో



పిర్యాదుదారుడు చుక్క గంగారెడ్డి తో పాటు పలువురు గ్రామస్థులు జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో గత మే నెల 9న 16 పిర్యాదులు చేశారు. అట్టి పిర్యాదులపై జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు డిఎల్పీవో కనకదుర్గ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం విచారణ చేపట్టారు. పాలకవర్గం నుండి, పిర్యాదుదారుని నుండి వాంగ్మూలంలను సేకరించి పంచాయతీ కార్యదర్శి నుండి వాంగ్మూలంతో పాటు జిపి రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బోర్ వెల్ వేయకున్నా వేసినట్లు బిల్లులు చెల్లించిన రూ.86,000-00 గురించి, పాత బావికి మళ్ళీ బావి త్రవ్వి గాజులు వేసినట్లు సుమారు రూ. 2,70,000-00 నుండి 3,00,000-00 వరకు బిల్లులు ఎత్తారనే అభియోగాలపై డిఎల్ పీవో కనకదుర్గ క్షేత్ర స్థాయిలో విచారణ జరిపారు. సమీప ప్రాంత ప్రజల నుండి, గ్రామ ప్రజల నుండి బోర్, బావి, బావికి వేసిన సిమెంట్ గాజుల బిల్లులపై మౌఖిక వాంగ్మూలం సేకరించారు. ఈ పాలక వర్గం ఎన్నికైన నుండి ఇక్కడ బోర్ వేయలేదని, బావి త్రవ్వలేదని, గాజులు కూడా వేయలేదని ప్రజలు తేల్చి చెప్పారు. ఇవన్నీ గత పాలక వర్గం హయాంలో 2015-16 కాలంలోనే జరిగాయని, అప్పుడే బిల్లుల చెల్లింపులు కూడా జరిగాయన్నారు.



అప్పటి ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ అయిన నేటి మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ ఇచ్చిన ప్రత్యేక నిధులతోనే బావి త్రవ్వి గాజులు వేశారని గ్రామ ప్రజలంతా ముక్తకంఠంతో విచారణ అధికారిణి డిఎల్ పీవో కనకదుర్గ కు వివరించారు. బుగ్గారం గ్రామ ప్రజలు ముక్తకంఠంతో సాక్ష్యం చెప్పిన ప్రజలపై పాలకులు విచారణ అధికారిణి ముందే కన్నెర్ర జేశారు. సర్పంచ్ భర్త, ఒక వార్డు సభ్యుడు, సర్పంచ్ సమీప బంధువు ఒకరు సాక్ష్యం చెప్పిన ప్రజలపై వాగ్వాదానికి దిగి బూతు మాటలతో మాటలు జారారు. బుగ్గారం ఎస్సై తీగల అశోక్ సూచన మేరకు ఏఎస్సై నర్సింగరావు ఆధ్వర్యంలో పలువురు పోలీస్ సిబ్బంది ఈ విచారణ కు తగిన విధంగా బందోబస్తు నిర్వహించారు. ఈ విచారణ లో, క్షేత్రస్థాయి పరిశీలన, ప్రజాభిప్రాయ సేకరణలో విచారణ అధికారిణి డిఎల్పీఓ కనకదుర్గ, పిర్యాదుదారుడు చుక్క గంగారెడ్డి లతో పాటు గ్రామ సర్పంచ్ మూల సుమలత, ఉప సర్పంచ్ చుక్క శ్రీనివాస్, వైస్ ఎంపిపి జోగినిపెల్లి సుచెందర్ రావు, వార్డు సభ్యులు చెట్ పల్లి లత, నగునూరి రామకృష్ణ, పొన్నం శంకర్, నక్క జితేందర్, ముద్దం శశికళ, రెంటం సరోజన, పంచాయతీ కార్యదర్శి నరేందర్, పంచాయతీ సిబ్బంది గ్రామప్రజలు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఎక్కడా లేని విధంగా డబుల్ బెడ్రూమ్ ఇండ్లు

### పేదల పక్షపాతి సీఎం కేసీఆర్

### ఇండ్లను ప్రారంభించి ఏడాది పూర్తి

**సికింద్రాబాద్ జూన్ 28 (ప్రజామంటలు):** పేదల పక్షపాతిగా దేశంలో ఎక్కడ లేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు తమ డివిజన్ లోని డబుల్ బెడ్రూమ్ లబ్దిదారులు ఎప్పటికీ రుణపడి ఉంటారని, పేదల పాలిట కేసీఆర్ ప్రత్యక్ష దైవమని కార్పొరేటర్ కురుమ హేమలత అన్నారు. సరిగ్గా ఇదే రోజు గత ఏడాది జూన్ 28 నాడు మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ చేతుల మీదుగా బన్సీలాల్ పేట డివిజన్ పొట్టి శ్రీరాములు నగర్ లో డబుల్ బెడ్రూమ్ ఇండ్లను ప్రారంభించారని అన్నారు. కాలం చెల్లిన పూరిండ్లు, గుడిసెల స్థానంలో లక్షలు విలువ చేసే డబుల్ బెడ్రూమ్ ఇండ్లను ఉచితంగా ఇవ్వడం దేశంలో ఏ రాష్ట్రంలో కూడ లేదన్నారు. ఏడాది కిత్రం జరిగిన శుభసందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం పొట్టి శ్రీరాములు నగర్ డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కాలనీ వాసులు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆనాటి డబుల్ బెడ్రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ప్రత్యేక శ్రద్ద వహించి, ఎలాగైన పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లను ఇవ్వాలనే పట్టుదలతో సాధించి,



పేదలకు జీవితంలో మరిచిపోలేని సాయం చేశారన్నారు. శీనన్న చేసిన మేలు తాము జీవితంలో మరవలేమని కాలనీ వాసులు పేర్కొన్నారు.

ఈసందర్బంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాసయాదవ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ కురుమ హేమలత భారీ కేకును కట్ చేశారు. కాలనీ వాసులు మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మీపతి, సాయి అశోక్, కార్తీక్, శ్రీకాంత్, అంజన్న, శంకర్, రాజు యాదవ్, చంద్రకళ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధం, సీజనల్ వ్యాధులపై అవగాహన

**జగిత్యాల జూన్ 28 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ వర్తక సంఘ వ్యాపారులతో, అంగన్ వాడి టీచర్స్, రిసోర్స్ పర్సన్, ఆశ కార్యకర్తలతో టౌన్ హల్ యందు సింగల్ యుజ్ ప్లాస్టిక్, సీజనల్




వ్యాధుల పట్ల అవగాహన సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఇట్టి సమావేశములో చైర్ పర్సన్ డా. భోగ శ్రావణి మాట్లాడుతూ.... భవిషత్తు తరాలకు పరిశుభ్ర వాతావరణం అందించాలని ఆ దిశగా వ్యాపారులు ప్లాస్టిక్ నిషేధం పాటించాలని, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిషేదం పై అవగాహన కల్పించాలని, అలాగే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, ప్రతి ఆదివారము పది గంటలకు పది నిమిషాలు మన కోసం మనం కార్యక్రమములో అంగన్ వాడి టీచర్, ఆర్.పి. మరియు ఆరోగ్య కార్యకర్తలు ఇంటి ఇంటికి అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించిన్నపుడు సీజనల్ వ్యాధులు రావని కావున ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమములో కమిషనర్ స్వరూప రాణి మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశానుసారం జూలై 1 నుండి 120 కన్న తక్కువ మందం గల ప్లాస్టిక్ మరియు ప్రస్తుతము వాడుకలో ఉన్న 16 వస్తువులను బ్యాన్ చేస్తున్నట్లు తెలియజేశారు. కావున వర్తక వ్యాపారులు ఇట్టి ప్లాస్టిక్ నిషేధం తప్పనిసరిగా అమలు చేయాలని మన పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరినారు. అలాగే అంగన్ వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఆర్.పిలు తమ విధి నిర్వహణలో ప్రజలకు చెత్తను తడి మరియు పొడిగా వేరు చేసి అందించుటకు, ప్లాస్టిక్ నిషేధం, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి ఆదివారము డ్రై డే పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి ఇంటి సెప్టిక్ టాంక్ ఔట్ లెట్ పైప్ కు మస్కిటో నెట్ ఏర్పాటు చేసుకోవాలని దోమల వృద్ధిని అరికట్టేల అవగాహన కల్పించాలని తెలిపారు. ఇట్టి సమావేశములో శానిటరీ ఇన్స్పెక్టర్ బాలా ఏళ్లం, ఐ.సి.డి.యస్ సూపర్ వైజర్ రాణి, వర్తక సంఘ అధ్యక్షులు, వివిధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, అంగన్ వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, మెప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇస్తున్న దళితబందు మంచిదే కానీ

# సబ్సిడీ రుణాల మాటేమిటి..!

### వడ్డీలు కట్టలేని స్థితిలో ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన దళిత యువత

**కోరుట్ల జూన్ 28 (ప్రజామంటలు):** రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ రంగాల్లో అర్హులైన దళితులకు ప్రతిఎటా ఇచ్చే స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలను ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్న అందించకపోవడం చోచనీయమని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ కార్యనిర్వాహక కమిటీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ఆరోపించారు. మంగళవారం కోరుట్ల లోని తన కార్యాలయంలో పేట భాస్కర్ పాత్రికేయులతో మాట్లాడుతూ.... ఎస్సీ కార్పొరేషన్ నిధుల నుండి దళితబందు పెరిట రాష్ట్ర ప్రభుత్వం కొంత మంది దళితులకు అందిస్తున్న సదుపాయాలను స్వాగతిస్తున్నమని అదే సందర్భంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే సబ్సిడీ రుణాల మాటేమిటని ప్రశ్నించారు.



ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని దళిత యువత గ్రహిస్తున్నారని ఇలానే కొనసాగితే భవిష్యత్తులో తిరుగుబాటు తప్పదన్నారు. ఎస్సీ కార్పొరేషన్ అధికారులు జరిపిన ఇంటర్వ్యూలో అర్హత పొందిన దళిత యువకులకు బ్యాంకుల నుండి ఇచ్చే రుణాలకు డిపాజిట్ చేస్తేనే ఫైల్ ఫైనల్ అవుతుందని బ్యాంకు అధికారులు తిరకాసు పెట్టడంతో తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులు చేసిమరి డిపాజిట్లు చేశారని, సంవత్సరం గడుస్తున్న సబ్సిడీ రుణాలు అందకపోవడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరుగుతున్నయని వాటిని కట్టలేని స్థితిలో వున్న దళిత యువత కు ఇకనైనా రుణాలు మంజూరు చేసి వారిని అదుకోవాలని పేట భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల మార్కుల ప్రభంజనం

**ఇబ్రహీంపట్నం జూన్ 28 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇబ్రహీంపట్నం వార్షిక పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభను చాటారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన వార్షిక పరీక్షల ఫలితాల్లో అత్యున్నత స్థాయి మార్కులు సాధించి మరోసారి మార్కుల ప్రభంజనం సృష్టించింది. ఎంపిసి బైపిసిలో తెడ్డు శృతి







986/1000. బైపిసి సెకండ్ ఇయర్ లో ఎం. శ్రేయహర్షిని 982/1000. సిఈసిట సెకండ్ ఇయర్ లో ఏ. మంగ 909/1000. హెచ్ఈసిం సెకండ్ ఇయర్ లో బి. శ్రీనివాస్ 795/1000. ఎంపిసి ఫస్ట్ ఇయర్ లో ఎన్. ప్రీతి 458/470. బైపిసి ఫస్ట్ ఇయర్ లో ఎం. జ్యోతిర్మయి 423/440. సిఈసి ఫస్ట్ ఇయర్ లో బి. రమ్య 464/500. హెచ్ఈసిట ఫస్ట్ ఇయర్ లో జి. వర్ష 389/500. ఇంత మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ అసం సంజీవ్. మరియు కళాశాల అధ్యాపక బృందం అభినందించారు. చదువుకున్న కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చి ఉన్నత స్థానానికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అని కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేమురీ లత సత్యనారాయణ విద్యార్థులకు శాలువా కప్పి సన్మానం చేసినారు.

## పెద్దాపూర్ గురుకుల కళాశాల విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

**మెట్‌పల్లి జూన్ 28 (ప్రజామంటలు):** ఇంటర్ ఫలితాలలో పెద్దాపూర్ గురుకుల కళాశాల విద్యార్థుల ప్రభంజనం నిన్న ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మెట్ పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపిసి గ్రూప్ లో డి. అభిలాష్, %ఢ% ఎన్. వంశీ కృష్ణ, ఎల్. ఆకాష్, 4710 కి గాను 464 మార్కులు సాధించారు. బై.పి.సి. జి. హశ్వంత్ %ఢ% జి. శ్రీ ఆకాష్ %ఢ% పి. శ్రీనివాస్ 440 కి గాను 434 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరంలో ఎంపిసి ఎన్. శివ రామ్ కృష్ణ 978/1000 మరియు బైపీసీ గ్రూప్ లో ఎల్. రఘు నందు 906/1000 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరిని ప్రిన్సిపాల్ కె. విద్యా సాగర్ అభినందించారు.

## మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ సిబ్బందికి పెంచిన పిఆర్సి

### 30 శాతాన్ని వర్తింపజేసి వేతనాలు చెల్లించాలి

**జనగామ జూన్ 28 (ప్రజామంటలు):** జిల్లాలోని మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పిఆర్సి 30 శాతాన్ని వర్తింపజేసి వారి వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ లో పనిచేస్తున్న సిబ్బందికి 30శాతం పిఆర్సి పెంచి వేతనాలు ఇస్తున్నప్పటికీ సంవత్సరం గడిచినా జనగామ జిల్లాలో మాత్రం పెంచిన పిఆర్సి ప్రకారం వేతనాలు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇది సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఏళ్ల తరబడి చాలీచాలని వేతనాలతో 24 గంటలు విద్యార్థులకు అందుబాటులో మోడల్ స్కూల్ హాస్టల్ లోనే ఉంటూ వారికి సేవలు చేస్తున్న మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బంది సమస్యల పట్ల జిల్లా విద్యాశాఖ అధికారులు దృష్టి సారించి వారి సమస్యలను పరిష్కరించాలని తక్షణమే 30 శాతం పిఆర్సి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని సిఐటియు ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ఇంటర్ ఒకేషనల్ ఫలితాలలో జనగామ జిల్లా ఫస్ట్ ర్యాంక్

### స్వామి వివేకానంద ఒకేషనల్ జూనియర్ కళాశాల

**జనగామ జూన్ 28 (ప్రజామంటలు):** ఇంటర్ ఒకేషనల్ ఫలితాల్లో జనగామ జిల్లా కేంద్రంలోమి స్వామి వివేకానంద ఒకేషనల్ జూనియర్



కళాశాల విద్యార్థులు జిల్లా మొదటి ర్యాంకుగా నిలిచారు. ఎం పి హెచ్ డబ్ల్యు మొదటి సంవత్సరంలో గుర్రం ఆశ 500 మార్కులకు గాను 487 మార్కులు, నేరెళ్ల నాగరాణి 487 మార్కులు సాధించి జిల్లా మొదటి ర్యాంకు గెలిచారు. ద్వితీయ సంవత్సరంలో సిహెచ్ అఖిల 1000 మార్కులకుగాను 971 మార్కులు సాధించి జిల్లా మొదటి యాంకర్ గా నిలిచారు.ఎం ఎల్ టి ప్రథమ సంవత్సరంలో పి. గాయత్రి 500 మార్కులకు గాను, 458 మార్కులు ద్వితీయ సంవత్సరంలో మధు 1000 మార్కులకు గాను, 924 మార్కులు సాధించారు ఎ అండ్ టి గ్రూపులో ఎం. రేవతి 928 మార్కులు కంప్యూటర్ విభాగంలో 844 మార్కులు సాధించి జిల్లా ఉత్తమ ర్యాంకర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఉడుగుల రమేష్ మాట్లాడుతూ జిల్లా మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు తల్లిదండ్రులకు అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఒకేషనల్ ద్వారానే జీవితంలో త్వరగా స్థిరపడొచ్చునని అన్నారు. కళాశాల పూర్వ విద్యార్థులు కూడా జనగామ జిల్లా మొదటి ర్యాంకు సాధించి ఉన్నతమైన స్థాయిలో ఉన్నారని, విద్యార్థులు వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కష్టపడి చదవాలని విద్యార్థులను కోరారు. ఈ జిల్లా ర్యాంకు సహకరించిన వారందరికీ అధ్యాపకులు కామెడీ శ్రీశైలం, యాదగిరి, శోభన్ బాబు, సంజీవులు, శ్రావణి, శ్రీలత, శేఖర్, జాంగిర్, వినోద్, మధు శుభాకాంక్షలు తెలిపారు.



విద్యారంగ మరియు ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని భీమదేవరపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్నటిఎస్‌యూటిఎఫ్ భీమదేవరపల్లి మండల సభ్యులు స్టాలిన్, రమేష్, దేవేందర్.

## రాజకీయ కోణం తప్ప, పీవిపై ప్రేమ లేదు

**భీమదేవరపల్లి జూన్ 28 (ప్రజామంటలు):** రాజకీయ కోణం తప్ప మహనీయుడి పై గౌరవం లేదని ఎం ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్ అన్నారు. శతజయంతి వేడుకల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదు అని దుయ్యబట్టారు. పివి కి భారత రత్న కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయాలన్నారు. వంగర లో అభివృద్ధి శున్యం, 15 కోట్లతో అభివృద్ధి అని పగల్బాలు పలికారు. కానీ, కానీ పివి మ్యూజియం



కూడ ప్రారంబానికి నోచుకోలేదు అన్నారు. పివి ని గౌరవించడం లో కెసిఆర్ ప్రభుత్వం వైఫల్యం చెందింది. వంగర ను మండల కేంద్రంగా మార్చి అభివృద్ధి చేయాలి అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎనగందుల లక్ష్మీనారాయణ, ఎంఆర్‌పిఎస్ హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి, మాదిగ దళిత నాయకులు భక్తుల చంద్ర మొగిలి, నవీన్, సురేష్, భరత్, భార్గవ్, ప్రవీణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో గొల్లపల్లి ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**గొల్లపల్లి జూన్ 28 (ప్రజామంటలు):** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మంగళవారం ప్రకటించిన ఫలితాలలో బాలుర కంటే



బాలికలు పై చేయిగా నిలిచారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎం.పీ.సీ. గ్రూపులో 470 మార్కులకు గాను అలిశెట్టి రచన (441), కొడిపెల్లి సోని (441), బరిబద్దల గణేష్ (436), తంగెళ్ళ త్రిష (428), గాజంగి వర్షిత (427), గాజుల శృతిలయ (414) మార్కులు సాధించగా, బై.పి.సి గ్రూప్ లో (440) మార్కులకు గాను గడుగు అమూల్య (403), చిందం రాజేష్ (401) మార్కులు సాధించారు. సి.ఈ.సి లో సిరవేని నవ్య (399) ముద్దం శివ గణేష్ (363) మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎం.పీ.సీ ద్వితీయ సంవత్సరంలో నక్క వర్ష (899) అలిశెట్టి పవన్ (899) బై.పి.సి. గ్రూప్ లో ముప్పిడి స్రవంతి (853), కాశెట్టి ప్రవళిక (851) మార్కులు సాధించారు. కళాశాలలో ద్వితీయ సంవత్సరం 182 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 122 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. ప్రథమ సంవత్సరంలో 187 మంది విద్యార్థులకు 97 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## 'అగ్నిపథ్ పథకం' అనాలోచితం

**జగిత్యాల జూన్ 28 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గాజుల నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనాలోచితంగా ప్రవేశపెట్టిన"అగ్నిపత్"పథకం యువతని వారి శక్తిని దోచుకోవడమే తప్ప వారికి మేలు చేసేది లేదు. వా రిని



నాలుగు సంవత్సరాలు సేవ చేయించుకొని ఆ తర్వాత ఎందుకు పనికిరాని వారిగా తయారు చేస్తారు. ఇది పూర్తిగా అనాలోచితంగా చేపట్టిన పథకం. దీన్ని కేంద్రం వెంటనే రద్దు చేయాలి. దీని వలన భారతదేశంలో జరుగుతున్న విధ్వంసాన్ని ఆపాలి. గతంలో రైతు సాగు చట్టాలు చేసి కేంద్రం భారీ మూల్యం చెల్లించుకుంది. మళ్లీ ఇప్పుడు "అగ్నిపత్" ఈ పథకం కూడా అలాంటిదే. కావున దీనిని వెంటనే రద్దు చేయాలి. సికింద్రాబాద్ లో జరిగిన సంఘటన లోని పోలీసుల కాల్పుల్లో "రాకేష్" తెలంగాణ బీసీ ముద్దుబిడ్డ. అతను కాల్పుల్లో మరణించడం చాలా బాధాకరం.

అతని కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం 10 కోట్ల నష్టపరిహారం ఇవ్వాలి. వారి కుటుంబంలో ఒకరికి కేంద్ర ప్రభుత్వ సంస్థలో ఉద్యోగం కల్పించాలని జిల్లా బిసి సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో గాజుల నాగరాజు, ఓరుగంటి బార్గవరామ్, గడప చంద్రశేఖర్, గాలిపెల్లి గంగప్రసాద్, రాజెందర్, తరుణ్,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నేతలకు మందకృష్ణ మాదిగ అల్టిమేటం

**డెడ్లైన్ జులై 1 లోపు వర్గీకరణపై ప్రకటన చేయండి**

**లేకుంటే జులై 2న సడక్బంద్, 3న ఛలో హైదరాబాద్**

**సికింద్రాబాద్ జూన్ 28 (ప్రజామంటలు):** ఎస్సీ వర్గీకరణ విషయంలో జులై ఒకటి లోపు సానుకూల ప్రకటన చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్శీగుట్ట లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీలు బండిసంజయ్, లక్ష్మణ్ లు బాధ్యత తీసుకొని కేంద్రాన్ని ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో వీరు వర్గీకరణ అంశానికి పూర్తి మద్దతు ఇచ్చిన మాటలను గుర్తు చేసుకోవాలని లేనిపక్షంలో ఎల్లుండి వీరి మాటలను మీడియా ముందు పెడతామన్నారు. జులై 2, 3 తేదిలో వర్గీకరణ సాధనకు తాము చేయబోయే శాంతి ఉద్యమంలో జరగబోయే పరిణామాలకు వీరే బాధ్యత వహించాల న్నారు. జులై 1న ఎమ్మార్పీఎస్ కార్యాలయం నుంచి ఇందిరాపార్కు వరకు శాంతియుతంగా చేసే తమ ప్రదర్శనకు పోలీసులు అనుమతి ఇవ్వడం కేంద్ర హెూం శాఖ పరిధిలో ఉన్నట్లు సమాచారం ఉందన్నారు. జులై 1న తమకు ప్రధాని మోడీని కలిసే అపాయిమెంట్ ఇవ్వాలని కోరారు.



2014లో తాము అడగకపోయిన ప్రధాని అభ్యర్థిగా ఉన్న మోడీ దగ్గరికి కిషన్ రెడ్డి, వెంకయ్యనాయుడు, దత్తాత్రేయలు తీసుకెళ్ళారని, అప్పుడు వర్గీకరణకు హామినిచ్చిన మోడీ ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉంటు న్నారని ప్రశ్నించారు. 8 ఏండ్ల కాలంలో ఆ నలుగురు ఉన్నతస్థాయి పదవులతో ప్రమోషన్ పొందగా, తమ మాదిగల బతుకలలో మాత్రం మార్పు రాలేదని మంద కృష్ణమాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ ఏనాడు కూడ ఏపార్టీకి, ఏ వ్యక్తికి గాని కొమ్ము కాయ లేదని, కేవలం ఎస్సీ వర్గీకరణ కోసం ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్‌ను ఎవరికి తాకట్టు పెట్టలేదన్నారు. మాదిగల ఓట్లు లేనిది తెలంగాణ, ఏపీల్లో అధికారం పొందడం అసాధ్యమని, బీజేపీ నాయకులు పగటి కలలు కనడం మానాలని మందకృష్ణ మాదిగ హితవు పలికారు. జులై 2, 3 తేదిలో తాము శాంతియుతంగా ఆందోళన చేస్తామని, కాని ఇది తమ చేతకాని తనమని బీజేపీ నాయకులు భావించవద్దని పేర్కొన్నారు.

ఈసందర్భంగా జులై 2 సడక్ బంద్, 3న ఛలో హైదరాబాద్ కార్యక్రమాలకు సంబందించిన పోస్టర్లను ఆవిష్కరిం చారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం కాయం

**కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**

**చిగురుమామిడి జూన్ 28 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాలు, 3వ తేదీ హైదరాబాదులో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రతి బూత్ లో ప్రచారం చేస్తూ మండల పార్టీ అధ్యక్షులు దుడ్డేల లక్ష్మీ నారాయణ తో కలిసి ఉల్లంపల్లి గ్రామములో పాల్గొన్న కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో కుంటంబ పాలన,అవినీతి పాలన నుండి తెలంగాణ ప్రజలను విముక్తి చెయ్యాలంటే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉంది. వచ్చే నెల 3వ తేదీ రోజున హైదరాబాద్ లో జరిగే భారీ బహిరంగ సభలో హుస్నాబాద్ నియోజకవర్గం నుండి పది వేల మందికి తగ్గకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు తరిలిరావాలని పిలుపినివ్వడం జరిగింది. అనంతరం ఉల్లంపల్లి శక్తి కేంద్రం ఇంఛార్జి కంది శంకర్ ఆధ్వర్యంలో రాగుల రవీందర్ బూత్ నెంబర్ 159, కోల సాయిలు బూత్ నెంబర్ 159/ఏ ఉల్లంపల్లి గ్రామ బూత్



అధ్యక్షులు పూర్తి కమిటీ వేసి ఇరువురు 1000/- రూ.ల చొప్పున పార్టీకి విరాళం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పైడిపెల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కొల ప్రసాద్, మహిళ మోర్చా అధ్యక్షులు బుర్ర విజయ, బూత్ ప్రధాన కార్యదర్శి పత్తేమ్ మోగిలి, శ్రీమూర్తి తిరుపతి, కానవేని హన్మయ్య, కోల జీవిత, కానవేని రాజయ్య, శ్రీమూర్తి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధాని నరేంద్రమోడీ

# బహిరంగ సభను విజయవంతం చేస్తాం : పృధ్విరాజ్

**భీమదేవరపల్లి జూన్ 28 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ భీందేవరపల్లి మండల కార్యవర్గ సమావేశం విజయవంతం అయ్యిందని భీమదేవరపల్లి బిజెపి మండల అధ్యక్షులు పృధ్విరాజ్ తెలిపారు. వచ్చే నెల 3 తేదీ రోజున భారత ప్రధానమంత్రి



నరేంద్రమోడీ సికింద్రబాద్ పెరేడ్ గ్రౌండ్ లో 10 లక్షల మంది తో ఏర్పటు చేసే బహిరంగ సభ ను విజయవంతం చెయ్యడం కోసం ప్రతి కార్యకర్త కంకణ బద్దులై పని చెయ్యాలని సూచించడం జరిగింది. మండలం నుండి 1000 మంది తరలి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. మండల రాజకీయ తీర్మానం లో భీందేవరపల్లి మండలం రాబోయే 3 నెలల కార్యవర్గ సమావేశం లోపు 30 పడకల ప్రభుత్వ హాస్పటల్ ను కేటాయించేటట్టు పోరాటం చెయ్యాలని. మండల లోని ముల్కనూర్ కేంద్రంగా బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్లు కేటాయించాలని వాటి గురించి పోరాటం చెయ్యాలని, గౌరేల్లి ప్రాజెక్ట్ భూ నిర్వసితులకు న్యాయం చేసి తగిన పారితోషకం ఇవ్వాలని, వారి రక్తంచిందించి ట్రయల్ రన్ చెయ్యకూడదు త్వరిత గతినా గౌరేల్లి ప్రాజెక్ట్ కు పూర్తి చేసేందుకు ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని రాజకీయ తీర్మానం చెయ్యడం జరిగింది. ఈ కార్యవర్గ సమావేశం కు ముఖ్య అతిధి గా మండల ఇంచార్జ్ జువ్వడి నర్సింగరావు, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్. సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య. పొలినేని సుధాకర్ రావు. ప్రధాన కార్యదర్శిలు సదానందం. సంపత్. గిర్రా సతీష్ పోడేటి బిక్షపతి. అంబీర్ కవిత. బొల్లంపేలి శ్యామ్. మోలుగు సంపత్. ఎండీ షొకజ్. వివిధ గ్రామాల శక్తి కేంద్ర ఇంచార్జ్ లు, బూత్ కమిటీ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

## గౌరవెల్లి ప్రాజెక్టు ప్రారంభించాలని

# 14వ రోజుకు చేరిన నిరసన దీక్ష

**చిగురుమామిడి జూన్ 28 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం లోని గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని విడుదల చేసి చిగురుమామిడి మండలాన్ని సస్యశ్యామలం చేయాలని,



మండలంలోని రైతులు ఐక్య వేదికగా ఏర్పడి ఐక్య వేదిక మండల అధ్యక్షులు పన్యాల భూపతి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన దీక్షా కార్యక్రమం 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మంగళవారం రోజున వారి నిరసన దీక్షా కార్యక్రమానికి సంఘీభావం గా టీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి , మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య ,సింగల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు ప్రాంతంగా ఉండే హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు సస్యశ్యామలంగా మారాలని హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ చొరవతో 8.23 టీఎంసీ ల నీటిని సాగుకు అందచేయాలని దానిని నిర్మించిన తర్వాత ప్రతిపక్షాలు కక్షపూరిత చర్యల ద్వారా గౌరవెల్లి ప్రాజెక్టు ట్రయిల్ రన్ నిలిపివేయించి నియోజకవర్గ రైతులకు నీరందకుండా చేస్తున్నారని వారు అన్నారు. గత ప్రభుత్వాలు చేయలేని పనిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసినందుకు ఓర్వలేని తనంగా ప్రతిపక్షాలు బావిస్తున్నాయని వారు అన్నారు. ఇప్పటికైన నిర్వాసితులు ట్రయిల్ రన్ కి సహకరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శులు బెజ్జంకి రాంబాబు, మాంకాలి కొమురయ్య, మండల నాయకులు దేశిని రాజయ్య, రాదారపు తిరుపతి, గొల్లపల్లి అరుణ, బొమ్మనపల్లి గ్రామశాఖ అధ్యక్షులు కత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలో మరో 3లక్షలమందికి పెన్షన్లు

**కేబినేట్ నిర్ణయానికి అనుగుణంగా చర్యలు**

**అమరావతి,జూన్28:** రాష్ట్రంలో కొత్తగా మరో 3 లక్షల 98 మందికి సామాజిక పింఛన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. వైఎస్ జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టాక అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంతృప్త స్థాయిలో పింఛన్లు అందించే విధానానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లోనూ ప్రభుత్వం 1.50 లక్షల మందికి



కొత్తగా పింఛన్లు మంజూరు చేసింది. తర్వాత డిసెంబర్ 1 నుంచి ఈ ఏడాది జూన్ 15వ తేదీ మధ్య పింఛన్ల కోసం అందిన దరఖాస్తులపై ఈ నెల 15-23 తేదీల మధ్య రెండు విడతలుగా పరిశీలన చేసి దాదాపు 3 లక్షల మందిని అర్హులుగా తేల్చారు. కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్దిదారులందరికీ జూలై 19న పింఛను మంజూరు పత్రంతోపాటు పింఛన్ కార్డు, పాస్‌బుక్‌లను అందజేయనున్నట్టు సెర్ప్ సీఈవో ఇంతియాజ్ అహ్మద్ వివరించారు. నవరత్న కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి వివిధ కారణాలతో అనర్హులుగా గుర్తించబడి తదుపరి పరిశీలనలో అర్హులుగా గుర్తించిన వారికి జూలై 19న ప్రత్యేకంగా ఆయా పథకాల లబ్ది అర్హులకు అందజేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఈ నెల 24న జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే కొత్తగా పింఛన్లు మంజూరైన వారికి కూడా అదే రోజున మంజూరు పత్రాలు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు సెర్ప్ సీఈవో ఇంతియాజ్ వివరించారు. ఇదిలా ఉండగా, జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టాక ప్రభుత్వం ఇప్పటిదాకా దాదాపు 20 లక్షల మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేసిందని అధికారులు వెల్లడించారు.

# తండ్రీ కొడుకులు కలిసినా ఏమీచేయలేరు

**ఎన్టీఆర్‌తో టిడిపికి సంబంధం లేనేలేదు**

**ఎవరైనా మహానాడు తరవాత..మినీమహానాడు చేస్తారా**

**మండిపడ్డ కొడాలి నాని**

**విజయవాడ,జూన్28:** నా చిన్నప్పటి నుంచి గుడివాడలో నన్ను ఓడిస్తానని చంద్రబాబు సవాళ్లు విసురుతూనే ఉన్నాడని మాజీ మంత్రి కొడాలి నాని ఎద్దేవా చేశారు. చంద్రబాబు, లోకేష్ కలిసొచ్చినా తనను ఏమీ చేయలేరని అన్నారు. సొంత కొడుకునే గెలిపించలేని అసమర్థుడు చంద్రబాబు అన్నారు. తాను పుట్టిన సొంత నియోజకవర్గంలోనే పార్టీని గెలిపించలేని పనికిమాలిన నాయకుడు చంద్రబాబు అంటూ కొడాలి నాని ఫైర్ అయ్యారు. 'ఎన్టీఆర్‌కు, టీడీపీకి సంబంధం లేదని ఎన్నికల సంఘానికి చంద్రబాబు లేఖ రాసిన విషయం వాస్తవం కాదా?. ఎన్టీఆర్ నుంచి పార్టీ గుర్తును లాక్కుని వెన్నుపోటు పొడిచిన వ్యక్తి చంద్రబాబు. ఎన్టీఆర్ ఏ పార్టీకి చెందిన వ్యక్తి కాదు.. ప్రజా నాయకుడు అన్నారు. బొమ్ములూరులో ఎన్టీఆర్ విగ్రహాన్ని పెట్టింది నేనే. విగ్రహం శిలాఫలకంపై నాపేరు వాళ్లకి కనిపించలేదా. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎవరైనా ఎక్కడైనా పెట్టుకోవచ్చు. ఎన్టీఆర్ విగ్రహానికి గోల్డ్ రంగు ఉంటుంది. ఎన్టీఆర్ విగ్రహానికి ఏ రంగు లైనా వేసుకోవచ్చు' అని కొడాలి నాని పేర్కొన్నారు. గుడివాడలో టీడీపీ మినీ మహానాడు రద్దుపై కొడాలి నాని సెటైర్స్ వేశారు. 'చంద్రబాబుకు ప్రకృతి కూడా సహకరించదు. ఎవరైనా చిన్న కర్మ చేసిన తర్వాత పెద్ద కర్మ చేస్తారు. మహానాడు తర్వాత మినీ మహానాడు చేయడం చంద్రబాబు తెలివి తక్కువ తనానికి నిదర్శనం. చంద్రబాబు సాంప్రదాయాలు పాటించడం తెలుసుకోవాలని కొడాలి నాని సూచించారు.

## మేనిఫెస్టో అంటే మాకు పవిత్రగ్రంధం

**- మంత్రిపెద్దిరెడ్డి వెల్లడి**

**అనంతపురం,జూన్28:** మేనిఫెస్టోను పవిత్ర గ్రంధంలా భావించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు అనంతపురంలో పెద్దిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను అన్నిటిని నెరవేర్చేందుకు సీఎం జగన్ నిరంతరం కృషి చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నారు. కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. ప్రతిపక్షనేత చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయక పోగా, 600 హామీలు ఇచ్చి.. మేనిఫెస్టోను కూడా వెబ్‌సైట్ నుంచి తొలగించారు. 30 లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌ది. ఆత్మకూరు ఉపఎన్నికలో వైఎస్సార్‌సీపీ 82888 ఓట్ల మెజార్టీ రావడం శుభపరిణామం అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు.

## తిరుపతి కోర్టుకు హాజరైన మోహన్‌బాబు

**కొడుకులతో కలసి వచ్చిననటుడు**

**ఫీజుకేసులో హాజరు..విచారణ వాయిదా**

**తిరుపతి,జూన్28:** నటుడు మంచు మోహన్‌బాబు మంగళవారం తిరుపతి కోర్టుకు హాజరయ్యారు. ఆయనతో పాటు కుమారులు మంచు విష్ణు, మంచు మనోజ్ కూడా కోర్టుకు వచ్చారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారన్న ఆరోపణల నేపథ్యంలో 2019లో అప్పటి ప్రభుత్వం మోహన్ బాబుపై కేసు నమోదు చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో 2019లో మదనపల్లి హైవేపై మోహన్‌బాబు ఫ్యామిలీ ఆందోళన చేసింది. దీంతో ఆరోజు కేసు నమోదు చేశారు. ఇదే కేసులో కోర్టుకు హాజరయ్యారు. అయితే న్యాయస్థానం ఈ కేసు విచారణను సెప్టెంబర్ 20కు వాయిదా వేసింది. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలంటూ నిరసన చేపట్టిన కేసులో మోహన్‌బాబు హాజరయ్యారు. జిల్లాలోని ఎన్టీఆర్కూడలి నుంచి విద్యార్థులతో కలిసి మోహన్ బాబు కుమారులిద్దరితో కోర్టు వరకు కాలినడకన వచ్చారు. నిరసన చేపట్టిన కేసులో శ్రీవిద్యానికేతన్ ఛైర్మన్, సినీనటుడు మోహన్ బాబు తిరుపతి కోర్టుకు హాజరయ్యారు. చంద్రగిరి పరిధిలోని శ్రీవిద్యానికేతన్ సమీపంలో 2019 మార్చి 22న విద్యార్థులతో కలిసి.. తిరుపతి - మదనపల్లె రహదారిపై ఆందోళన నిర్వహించారు. అందులో.. మోహన్ బాబుతో పాటు మంచు విష్ణు, మంచు మనోజ్ పాల్గొన్నారు. అప్పట్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో మోహన్ బాబుపై చంద్రగిరి పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. తిరుపతిలో జరుగుతున్న కేసు విచారణకు హాజరు కావాలంటూ కోర్టు సమన్లు జారీ చేయడంతో ఇవాళ కుమారులిద్దరితో కలిసి కోర్టుకు హాజరయ్యారు. విచారించిన ధర్మాసనం.. సెప్టెంబర్ 20కు వాయిదా వేసింది.

## జగన్ జైత్రయాత్రను ఆపలేరు: గోరంట్ల

**శ్రీసత్యసాయి జిల్లా,జూన్28:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు నారా లోకేష్‌ను హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ విమర్శించారు. స్కూల్ లీడర్‌గా కూడా గెలవలేని లోకేష్‌ను మంగళగిరి ప్రజలు ఓడించారు. లోకేష్ పాదయాత్ర చేసినా, పవన్ కళ్యాణ్ బస్ యాత్ర చేసినా, చంద్రబాబు కాశీ యాత్ర చేసినా, సీఎం జగన్ జైత్ర యాత్రను ఆపలేరని అన్నారు. ఇలాంటోళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వచ్చే ఎన్నికల్లో వైసీపీని 175 స్థానాల్లో గెలిపించాలని ఎంపీ కోరారు. ప్రజలు వీరికి బుద్ధి చెప్పినా వారికి మాత్రంబుద్ధి రావడం లేదన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com